# వరప్రసాదముల మాత

ఆధ్యాత్మిక మాసపత్రిక
గుణదలమాత పుణ్యక్షేత్రం

DIOECESIS VIJAYAVADANA
DUC IN ALTUM

అక్టోబరు
2026



సంపుటి : 23
సంచిక : 10

# వరప్రసాదముల మాత మాసపత్రిక

ముద్రాణానుమతి
మోస్ట్ రెవ.డా॥ తెలగతోటి జోసఫ్ రాజారావు గారు
విజయవాడ పీఠాధిపతులు

చీఫ్ ఎడిటర్
రెవ.ఫా. యేలేటి విలియం జయరాజు

సంపాదకులు
రెవ.ఫా. బుర్రి జాన్ పీటర్

సర్క్యులేషన్ మేనేజర్
రెవ.ఫా. జంగా రాజేష్

## విషయ సూచిక

| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 3-4 |
| 2. | పవిత్ర కన్య మరియమ్మ | 5-6 |
| 3. | క్రైస్తవ సంజ్ఞలు సూచికలు | 7-9 |
| 4. | కన్యలందరి కవచము | 10-14 |
| 5. | దేవుని పుత్రిక..... | 15-19 |
| 6. | నూతన నిబంధనలో.... | 20-23 |
| 7. | వేదవ్యాపక ఆదివారపు.... | 24-26 |
| 8. | మన పునీతులు | 27-28 |
| 9. | వాటికన్ వార్తలు | 29-31 |
| 10. | క్విజ్ | 32-33 |
| 11. | అక్టోబరు మాసంలో | 34 |
| 12. | గుణదలమాత పుణ్యక్షేత్రంలో | 35-36 |

## చందా వివరాలు

| | |
|---|---|
| 1 సం॥ చందా రూ. | 100/- |
| 3 సం॥ల చందా రూ. | 300/- |
| 5 సం॥ల చందా రూ. | 500/- |
| జీవిత సభ్యత్వం రూ. | 5000/- |

ఎడిటోరియల్ బోర్డు సభ్యులు

1. రెవ. ఫా. మొండ్రు కిషోర్
సహాయగురువులు, గుణదల

2. రెవ. ఫా.అందుగుల శ్రీకాంత్
సహాయగురువులు, గుణదల

3. శ్రీ నువ్వుల విజయరాజు, గుణదల

4. శ్రీ ఎన్. జాన్‌డేవిడ్, విజయవాడ

5. శ్రీ గోలి విజయానంద్ జోసఫ్ గుణదల

6. శ్రీమతి ఎమ్. అన్నమ్మ, మాచవరం

## గుణదలమాత పుణ్యక్షేత్రం

ఆరాధన సమయములు

**ఆదివారం**

| | |
|---|---|
| మొదటి దివ్యబలిపూజ | : ఉదయం గం॥ 6-30 ని॥లకు |
| రెండవ దివ్యబలిపూజ | : ఉదయం గం॥ 8-30 ని॥లకు |
| మూడవ దివ్యబలిపూజ | : ఉదయం 11-00 గం॥లకు |
| నాల్గవ దివ్యబలిపూజ | : సాయంత్రం 6-00 గం॥లకు |

**సోమవారం నుండి శనివారం వరకు**

మొదటి దివ్యబలిపూజ : ఉదయం 6-15 ని॥లకు
రెండవ దివ్యబలిపూజ : సాయంత్రం 6-00 గం॥లకు
జపమాల, దివ్యపూజ

దక్షిణ భారత దేశములో రెండవ క్రైస్తవ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతూ అనేక మంది భక్తులను గుణదలమాత తన చెంతకు ఆకర్షిస్తున్నారు. పుణ్యక్షేత్ర వివరణతో వివిధ ఆధ్మాత్మిక వ్యాసాలతో ప్రతి నెల మీ ఇంటికి పంపుచున్న పత్రిక ద్వారా వరప్రసాదములమాత (గుణదలమాత) తన చల్లని దీవెనలతో మిమ్ము నింపునుగాక. దీనిని వినియోగించుకొని పత్రిక పొందుకోవలసినదిగా మనవి చేయుచున్నాము.

CELL : 91 99486 95979, Visit at : www.gunadalamatha.org





















# గుణదల లూర్దుమాత పుణ్యక్షేత్ర
# శతాబ్ది దేవాలయ నిర్మాణము

**ప్రియ మరియమాత భక్తులారా చేయి చేయి కలపండి. గుణదల లూర్దుమాత శతాబ్ది దేవాలయాన్ని నిర్మించండి.**

గుణదలమాత పుణ్యక్షేత్రం 1923 వ సం॥ రెవ. ఫా. అర్లాటిPIME గురువుల ద్వారా ప్రారంభమై అంచలంచలగా అభివృద్ధి చెందుతూ భారతావనిలో రెండవ అతిపెద్ద మరియమాత పుణ్యక్షేత్రముగా సంతరించుకుంది. గుణదలమాత లక్షలాది భక్తులను తన చెంతకు ఆహ్వానిస్తూ వారిని ఆదరిస్తూ తన ప్రార్థనా సహాయం కోరిన వారందరికి దేవుని అనుగ్రహాలను క్రుమ్మరిస్తుంది. వేలాది భక్తులు ఈ పుణ్య క్షేత్రాన్ని దర్శిస్తున్న కారణంగా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని భక్తుల అభిలాషను, సౌకర్యాన్ని పరిగణిస్తూ గొప్ప దేవాలయ నిర్మాణాన్ని తలపెట్టడం జరిగింది. కావున ఈ గుణదలమాత పుణ్యక్షేత్ర ఆలయ సంకల్ప సిద్ధికి మీ ప్రార్థనలతో, విరాళాలతో కలసి రావాలని ప్రేమతో మిమ్మందరిని కోరుచున్నాము.

**గమనిక:**
ఒక లక్ష ఆ పైన విరాళాలు ఇచ్చిన దాతల పేర్లు శిలా ఫలకంపై లిఖించబడును. మిగతా దాతల పేర్లను Souvenirలో ముద్రించబడును




**మీ విరాళం**

మీ మనియార్డర్ / డిడిలను (పాన్ కార్డ్ నంబర్‌తో)
*The RC Diocese of Hyderabad Deccan Society, Vijayawada, Gunadala Matha Shrine*
పేరు మీదగా తీసి ఈ క్రింది అడ్రస్‌కు పంపించండి.
ఫా. యేలేటి విలియం జయరాజు
రెక్టర్ & విచారణ గురువు ఫోన్: 99486 95979, 94401 12335
గుణదలమాత పుణ్యక్షేత్రం, గుణదల, విజయవాడ - 4,

**మీ విరాళం**

బ్యాంక్/ online ద్వారా పంపదలచినవారు, (పాన్ కార్డ్ నంబర్‌తో)
ఈ క్రింది నెంబరుకు పంపగలరు.
THE R.C. DIOCESE OF HYDERABAD DECCAN SOCIETY, VIJAYAWADA
GUNADALAMATHA SHRINE
GUNADALA
THE SOUTH INDIAN BANK
A/C. NO : 0921053000000708
IFSC : SIBL0000921
CUSTOMER ID : A51539041

















GUNADALA LOURDUMATHA
CENTENARY CHURCH
Let's together Build the
House of God in honour
of His Mother
The names of those who donate 1 lakh &
above will be written on the Marble Slab
and others in the Souvenir
Please send your donations through
MO/DD (with PAN Number)
In favour of
The RC Diocese of Hyderabad
Deccan Society, Vijayawada,
Gunadala Matha Shrine
and Send to the below Address
Fr. Eleti William Jaya Raju
Rector & Parish Priest
Cell : 99486 95979, 94401 12335
Gunadalamatha Shrine, Gunadala,
Vijayawada - 520 004. Andhra Pradesh, INDIA
Those who donate Money
throught Bank/ online
please see the details below
(with PAN Number)
THE R.C. DIOCESE OF HYDERABAD
DECCAN SOCIETY, VIJAYAWADA
GUNADALAMATHA SHRINE
GUNADALA
THE SOUTH INDIAN BANK
A/C. NO : 0921053000000708
IFSC : SIBL0000921
CUSTOMER ID : A51539041
Most Rev. Thelagathoti Joseph Raja Rao
Bishop of Vijayawada



(గత సంచిక తరువాయి)

# సంపాదకీయం

## అనంతమైన ఆత్మగౌరవం

**మానవ గౌరవ ప్రకటన పత్రం**

***"Dignitas infinita" On Human Dignity***

Declaration of the Dicastery for the Doctrine of Faith

**విశ్వాస చట్ట విభాగం జారీ చేసిన అధికారపత్రం**

### మానవ గౌరవం -మౌలికాంశాల వివరణ :

**(A FUNDAMENTAL CLARIFICATION) :**

**12.** ఇకపోతే-పేదరికంలో పుట్టి, శ్రామికుల మధ్య శ్రామికుడుగా కష్టజీవిగా పెరిగి పెద్దవాడైన యేసు ప్రభువు-తన జీవితాదర్శం ద్వారానే-పేదలలో శ్రమ జీవులలో ఉండే అమూల్యమైన ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పారు.[20]

అలాగే-తన బహిరంగ జీవితకాలంలో సైతం ప్రభువు- దేవుని "పోలిక"లో సృష్టింపబడిన మానవులందరు ఏ విధంగా గౌరవనీయులో, సామాజిక భౌతిక స్థితిగతులకు అతీతంగా-మనుషు లందరిలో "ఆత్మగౌరవం" ఎలా సచేతనంగా ఉంటుందో మాటల ద్వారా చేతల ద్వారా వెల్లడించారు.

అంతేకాదు-అనేకానేక కారణాల వలన సమాజంలో "బహిష్కృతులు"గా బాధింపబడుతూ, "పాపులు"గా నిందింపబడుతూ దయనీయంగా బతుకుతోన్న దీనజనుల ఆత్మగౌరవాన్ని పునరుద్ధరించే ప్రయత్నంలో ప్రభువు - సంస్కృతి పరమైన అవరోధాలను, మతపరమైన అనాచారాలను సవాలు చేశారు. ఉదాహరణకు - సమకాలీన సమాజం చేత ఈసడింపబడుతోన్న - సుంకరులు (చూడండి. మత్తయి 9:10-11), స్త్రీలు (చూడండి. యోహాను 4:1-42). పిల్లలు (చూడండి. మార్కు 10:14-15), కుష్టురోగులు (చూడండి.మత్తయి 8:2-3), వ్యాధిగ్రస్తులు (చూడండి. మార్కు 1:29-34), పరదేసులు (చూడండి. మత్తయి 25:35), వితంతువులు (చూడండి. లూకా 7:11-15)- మొదలైన వారందరికీ ప్రభువు బాసటగా నిలిచారు, వారి "గౌరవా"న్ని కాపాడారు. వారిని స్వస్థపరచారు,

ఆకలి తీర్చారు, రక్షగా నిలిచారు, విమోచించారు, రక్షాభాగ్యాన్ని అనుగ్రహించారు.

పవిత్రగ్రంథం యేసుప్రభువును "మంచి కాపరి" గా అభివర్ణిస్తుంది. అవును. ఆయన తప్పి పోయిన గొర్రెపిల్లను వెదకుతూ వెళ్లి కాపాడే కాపరి (చూడండి. మత్తయి 18:12-14).

అంతేకాదు.ప్రభువు తనను తాను సమాజంలో ఉన్న "అత్యల్పు"లతో సరిపోల్చుకుంటారు. "ఈ నా సోదరులలో అత్యల్పుడైన ఏ ఒక్కనికి మీరు ఇవి చేసిన, అవి నాకు చేసితిరి" (మత్తయి 25:40).

పవిత్ర గ్రంథ పరిభాషలో-"అత్యల్పులు / చిన్నవారలు" అంటే-కేవలం "చిన్న పిల్లలు" అని అర్థంకాదు. సమాజంలోని బడుగులు, బల హీనులు, బహిష్కృతులు, నిరుపేదలు, నిర్భాగ్యులు, అందరిచే తృణీకరింపబడినవారు, చిన్నచూపు చూడబడే వారు, ఇంకా- నిరక్ష రాస్యులు, వ్యాధిగ్రస్తులు, బలవంతులచేత నిత్యమూ పీడింప బడుతోన్న దుర్బలులు-వీరంతా ప్రభువు పేర్కొన్న "అత్యల్పుల" కోవ లోనికే వస్తారు.

మరో విశేషం ఏమిటంటే-తాను మహిమాన్వితుడై మరల వచ్చే గడియలో ప్రభువు "ఈ అత్యల్పుల పట్ల చూపే ప్రేమాదరాలు" ఆధారంగానే మానవులకు అంతిమ తీర్పు జరుగు తుందని ప్రకటించారు. అంటే తనను తాను సరి పోల్చుకున్న అత్యల్పులు-అన్నార్తులు, దాహార్తులు, పరదేసులు, వస్త్రహీనులు, రోగులు, బందీలు - మొదలైన బాధిత మానవుల పట్ల చూపే ప్రేమే ప్రభువు తీర్పుకు పరమ ప్రమాణ మవుతుంది (చూడండి. మత్తయి 25:34-36).

అవును. రక్త సంబంధాలతో, మతపరమైన అనుబంధాలతో నిమిత్తం లేకుండా -ప్రపంచ మానవాళిలో ప్రతి ఒక్కరికీ మేలు చేయడమే- ప్రభువు తీర్చే తుది తీర్పుకు మూలాధారమైన ప్రేమాజ్ఞ.

అపోస్తలు పునీత పౌలు ఇదే చెబుతారు. క్రైస్తవ విశ్వాసులంతా తమ ఆత్మ గౌరవానికి తగ్గట్లు గౌరవప్రదంగా జీవించాలనీ, సాటి మానవుల మౌలిక హక్కులన్నిటినీ గౌరవిస్తూ శాంతియుత సహజీవనం నెరపాలనీ బోధిస్తారు (చూడండి. రోమా 13:8-10).

ఇదంతా ప్రభువు మనకిచ్చిన ప్రేమాజ్ఞా పాలనంలో భాగంగానే జరగాలని స్పష్టంచేస్తారు (1కొరింథీ 13:1-13).

(ఇంకా వుంది)

**ఆశీస్సులతో...**



**రెవ.ఫా. విలియం జయరాజు యేలేటి**
**ప్రధాన సంపాదకులు**



# పవిత్ర కన్య మరియమ్మ
## (The Blessed Virgin Mary)

(గత సంచిక తరువాయి)

**- రెవ.ఫా. జాన్ పీటర్ (సంపాదకులు)**

**36. వ్యాకులమాత (సెప్టెంబరు 15)**

**చరిత్ర :**

1227వ సంవత్సరములో ఫునౌపులో వున్న ఒక మఠములో వ్యాకులమాత పేరిట మొట్టమొదటి పీఠము నిర్మింపబడింది. పవిత్ర శుక్రవారమునకు ముందు వ్యాకులమాత స్వరూపమును విశ్వాసులు ప్రదక్షణలో వాడటం ఆచారంగా చేసేవారు. 1431 లో కీలేనులో జరిగిన ఒక ధర్మసభ Syned ద్వారా వ్యాకులమాత పండుగ ప్రారంభించ బడినట్లు మనం గమనింపగలం. అప్పటిలో పునరుత్థాన పండుగ ప్రారంభించబడినట్లు ఈ పండుగ తూర్పుయూరప్‌లోని కొన్ని ప్రాంతాలలో జరుపుకొను ఆచారముండేది. 1570లో 5వ పయస్ పాపుగారు శ్రీసభకు అందించిన ట్రిడెంటైన్ క్యాలిండరులో ఈ పండుగ కన్పించదు. 1667వ సంవత్సరములో వాటికన్ వ్యాకులమాత పండుగను జరుపుకొన సర్వైట్ సభవారికి అనుమతించడం జరిగింది.

**విశ్లేషణ :**

శ్రమల వారంలో శుక్రవారం మరియు సెప్టెంబరు నెల మధ్య రోజు శ్రీసభ వ్యాకులమాత దు:ఖమును స్మరిస్తుంది. ఆమె జీవితంలో అనుభవించిన ఏడు కష్టాలు కూడా వృద్ధుడైన సిమియోను పల్కిన పలుకులే.

1. ఆమె హృదయం నుండి ఒక బాకు దూసుకు పోతుందని.
2. 300 మైళ్ళు పసిబిడ్డతో ఐగుప్తు దేశమునకు ప్రయాణం చేసినపుడు
3. యేసు 12సం॥ ప్రాయమున యెరూషలేము దేవాలయం వద్ద తప్పిపోయినప్పుడు.
4. యేసు కలువరికి సిలువ మోస్తున్న మార్గంలో.
5. కుమారుడు సిలువ వేయబడినప్పుడు.
6. కుమారుని శరీరం క్రిందికి దించి ఆమె ఒడిలో ఉంచినప్పుడు.
7. సమాధి చేసినప్పుడు ఆమె పొందిన దు:ఖం వర్ణనాతీతం.

1668లో ఈ పండుగ మరియమాత మతవర్గానికి ఈయబడింది. 1814లో ఏడవ భక్తినాధ పాపుగారు ప్రవాసము నుండి రాగల్గినందుకు అతను ఈ పండుగను యావత్ శ్రీసభకు కృతజ్ఞత పూర్వకంగా అనుగ్రహించారు.

**ధ్యానము :**

పవిత్రుడు, నిర్ధోషి అయిన తన కుమారుడు అతి క్రూరముగా చంపబడుతుంటే ఏ తల్లి అయినా చూడగలదా! ఆ బాధ ఆమె హృదయము తట్టు కొనగలదా? వ్యాకులమాత కుమారుడు ఆమె కన్నులముందే సిలువలో వ్రేలాడుతూ అతి ఘోరముగా చంపబడుతున్నాడు. క్రైస్తవ మతము యొుక్క మధ్యస్థానము క్రీస్తు మరణ పునరుత్థానములే కదా! వానిలో వ్యాకులమాత పాల్గొంది. సిలువ పీఠము క్రింద నిలచిన ఆ వ్యాకుల భరిత మరియ ఆమె కన్నులతో చూడటం ఎంత బాధాకరం దీని కంటే ముందు కూడా మరియ మరికొన్ని వ్యాకులములను భరించింది.

## 37. జపమాలమాత (అక్టోబరు 7)

**చరిత్ర :**

**"జపమాలను శాంతిని సమకూర్చే ప్రార్ధనగా చెప్పమని నాకన్నా ముందు పాపుగార్లు బోధించి ఉన్నారు. కుటుంబములలో, లోకములో, శాంతి కోసము జపమాల జపించండి," అక్టోబరు 16, 2002వ** తేది బుధవారము రెండవ జాన్‌పాల్ పాపు గారు, **"రోజారియుమ్ వర్జిన్స్"** విశ్వలేఖ. పునీత దోమినిక్ గారి సమయంలో అక్టోబరు 7, 1571లొ లెప్పాంతోలో అల్బెనియన్ ఇస్లాము వారిపై, యుద్ధములో విజయమును సాధించటానికి పునీత 5వ భక్తినాధ పాపుగారిచే క్రైస్తవులకు ఒసగబడిన బలమైన ఆయుధము "జపమాల ప్రార్ధన"గా చరిత్రలో చెప్పబడింది. చరిత్రలో అప్పుడు జపమాలను శ్రీసభ ప్రార్ధనా క్రమములో చేర్చుటము జరిగింది. ఆ విజయమును పురస్కరించుకొని "విజయోత్సవ మాత" అను పండుగను స్థాపించగా దానిని 13వ గ్రెగోరి పాపు గారు "పరిశుద్ధ జపమాలమాత పండుగ" గా మార్చటం జరిగినది.

(ఇంకా వుంది)




# క్రైస్తవ సంజ్ఞలు - సూచికలు

- డా॥ సగినాల పాల్‌ప్రకాశ్, కడప పీఠాధిపతులు

**1. మత్యము (చేప)**

ఆది క్రీస్తు శకం 1వ శతాబ్దం... రోము నగరంలో అప్పుడప్పుడే మొగ్గతొడిగి వికసిస్తున్న క్రైస్తవ మతం పట్ల, రోమనులు, రోమను పాలకులు కత్తి కట్టారు. క్రైస్తవులను హింసించడం ప్రారంభించారు. పాలకులు క్రైస్తవాన్ని తమ అధికారానికి ప్రమాదంగా (threat) భావించారు. ఇతర మతాల వారు, అది తమ మతాల ఉనికిని లేకుండా చేస్తుందని భయపడ్డారు. ఫలితంగా క్రైస్తవులను నిందించడం, వారి మీద రాజద్రోహులుగా, దేశ ద్రోహులుగా ముద్రవేయడం ప్రారంభించారు. మూఢ నమ్మకాలు, వ్యక్తి ఆరాధనలు ప్రభలంగా ఉండే రోజులవి. రోమను పాలకులు అది అవకాశంగా తీసికొని అమాయకులైన ప్రజలను తప్పుదోవ పట్టించేవారు. రోమను సామ్రాజ్యానికి క్రైస్తవులు శత్రువులన్న అపోహ కలిగించారు. నీరో చక్రవర్తి రోమును తగులబెట్టించి ఆ తప్పును క్రైస్తవుల మీదికి నెట్టాడు. తన పాపానికి క్రైస్తవులను పావులుగా వాడుకొన్నడు. క్రైస్తవులు కనిపిస్తే హింసించి చంపమని ఆజ్ఞలు జారీ చేశాడు. సమావేశాలు నిర్వహిస్తే పాలకులకు తెలియజేయాలని ఆజ్ఞాపించాడు. అమాయుకులైన ప్రజలు మూర్ఖత్వంతో పాలకుల మాటలను గుడ్డిగా నమ్మేవారు. అయితే ఈ కష్టకాలంలోనే క్రైస్తవ మతం దేదీప్యమానంగా వెలుగొందింది. ఎంతటి ప్రతికూల వాతావరణం ఎదురైనా, ప్రాణాలకు

తెగించి తమ విశ్వాసాన్ని నిలబెట్టుకొన్నారు, ఆనాటి క్రైస్తవులు. బహిరంగ సమావేశాలు నిషిద్ధ మయ్యాయి. దొరికితే సజీవంగా క్రూర మృగాలకు వేస్తారు. అందుకని క్రైస్తవులు భూగృహాలలో సమావేశమయ్యేవారు. అవి ఇప్పటికీ రోము నగరంలో దర్శన మిస్తాయి. బహిరంగంగా క్రైస్తవులు కలుసుకొని పరస్పరం సంభాషించుకోవడం ప్రమాదం. అందుకని కొన్ని సంజ్ఞలను – సూచికలను, సంకేత భాషను (Code Language) ఏర్పరచు కొన్నారు. అవి క్రైస్తవులకు మాత్రమే తెలిసేవి. ఇతరులకు తెలియకుండా గోప్యంగా ఉంచుకొనేవారు. ఇతరులకు తెలిస్తే ప్రాణాపాయం తప్పదు. అందులో విశేషంగా చెప్పుకోవలసినది 'చేప' గుర్తు. ఆ కాలంలో గ్రీకు భాష ప్రాచుర్యంలో ఉండేది. క్రైస్తవ సాహిత్యం కూడా మొదట గ్రీకు భాషలోనే వ్రాయబడింది. గ్రీకు భాషలో చేపను (Ichthus) అని అంటారు. ఈ చేప గురుతును సోదర క్రైస్తవులు గుర్తు పట్టేందుకు వీలుగా వాడేవారు. ఆ గుర్తు గ్రీకు భాషలో ఇలా ఉంటుంది .




చేప గుర్తును ఎందుకు ఎన్నుకొన్నారు అనే అనుమానం రావచ్చు. అందుకు కారణం ఉంది. గ్రీకు భాషలో చేప పదంలోని అక్షరాలను మొదటి అక్షరంగా తీసుకొని అయిదు పదాలను రూపొందించారు. అలా అల్లిన ఆ పదాలను కలిపితే అవి "యేసుక్రీస్తు దైవకుమారుడు, రక్షకుడు" అనే అర్థాన్నిస్తాయి. ఈ క్రింది వివరాలను పరిశీలించండి:

**ΙΧΘΥΣ**

| | | | | |
|---|---|---|---|---|
| Ι | - (Iota) | (Ἰησοῦς) | - Jesus | - యేసు |
| Χ | - (chi) | (Χριστός) | - Christ | - క్రీస్తు |
| Θ | - (theta) | (Θεός) | - of God | - దేవుని |
| Υ | - (upsilon) | (Υἱός) | - Son | - కుమారుడు |
| Σ | - (sigma) | (Σωτήρ) | - Savior | - రక్షకుడు |

ఈ అక్షరాలన్నీ వ్రాయకుండా సంక్షిప్తంగా చేప గుర్తును మాత్రమే ఉపయోగించేవారు. ఇది వారి గుర్తింపుకు సంకేతం. క్రైస్తవుల సమాధుల మీద, ఇళ్ళకు, ఈ చేప గుర్తును ఇతర క్రైస్తవులు గుర్తించే విధంగా అమర్చేవారు. రోమను సామ్రాజ్యంలో ఇతర జంతువులకున్నంత ప్రాధాన్యత చేపకు లేదు. అది అతి సాధారణమైన ప్రాణి. అందువల్ల కూడా ఈ సంకేతం రోమనుల దృష్టినుండి క్రైస్తవులు తప్పించుకోవడానికి ఉపయోగపడింది.

ఒక క్రైస్తవుడు ఇంకో క్రైస్తవున్ని గుర్తుపట్టాలంటే నేల మీద చేప బొమ్మలోని మొదటిగీతను గీసేవాడు. ఆ అపరిచితుడు క్రైస్తవుడయితే వెంటనే రెండవ గీతను గీసి చేపబొమ్మను పూర్తి చేసేవాడు.

ఇరువురూ క్రైస్తవులని తెలుసుకొని పలుకరించుకునే వారు తెలియని వ్యక్తి అయితే అదొక పిచ్చిగీత అనుకొని పట్టించు కోకుండా వెళ్ళిపోయేవాడు. ఈ విధంగా చేప గుర్తు ఆకాలంలోని క్రైస్తవులకు ఉపకారం చేసింది.

ఇప్పుడు ఈ చేపగుర్తు దేవాలయాలలో అనేక చోట్ల కనిపిస్తుంది. ప్రాచీన దేవాలయాలలోని గోడలమీద, గురువుల వస్త్రాలమీద, పీఠం మీది వస్త్రాల మీద, క్రైస్తవ సాహిత్యంలో ఇలా అనేకచోట్ల కనుపిస్తుంది.

ఈ చేపగుర్తుకూ, క్రీస్తు ఐదువేల మందికి అద్భుతంగా పంచిపెట్టిన చేపలకు సంబంధం లేదు. ఈ గుర్తు అంతకంటే మిన్నగా, సాక్షాత్తు దైవ కుమారుడు, రక్షకుడైన యేసుక్రీస్తును సూచిస్తుందని గుర్తుంచుకోవాలి.




**వరప్రసాదములమాత మాసపత్రిక వార్షిక చందా రూ. 100/-**

**మనియార్డరు చేయవలసిన చిరునామా**

**రెవ.ఫా. విలియం జయరాజు యేలేటి,** రెక్టర్
గుణదలమాత పుణ్యక్షేత్రం,
గుణదల, విజయవాడ - 520 004, కృష్ణాజిల్లా

మనియార్డర్ చేయువారు పిన్‌కోడ్‌తో సహా మీ చిరునామా వ్రాయగలరు

**వరప్రసాదములమాత మాసపత్రిక చందాదారులకు మనవి : సంవత్సరం గడచిన వారు రూ. 100/- చెల్లించి మీ చందాను నూత్నీకరించుకోవలయును.**

**1000 రూపాయలు మించి విరాళాలు పంపిన వారి పేర్లు ఈ మాసపత్రికలో ముద్రించబడును.**

# కన్యలందరి కవచము

# 17. మరియమాతకు విజ్ఞాపనం చేయుటను పవిత్ర గ్రంథం ఖండిస్తుందా?



**- రచన : రెవ. ఫాదర్ డాక్టర్ బల్తజార్ గుదె**

తన వాదమును సమర్థించుకొనుటలో నైపుణ్యం గల ఒక ప్రొటెస్టంట్ సోదరుడు జేమ్స్ వైట్. అతడు మరియమాతను సంబోధిస్తూ ప్రార్థన చేయుటగానీ, ఆమెకు విజ్ఞాపనం చేయుటగానీ పవిత్ర గ్రంథం అంగీకరించదు. పునీతులకు కూడ ప్రార్థన చేయుటను కూడ బైబులు ఖండిస్తుంది అనే వాదమును లేవనెత్తాడు. అతని వాదనం ఇట్లు కొనసాగింది:

**మృతులతో ఎట్టి సంభాషణం జరుపరాదని బైబులు గట్టిగా దండిస్తుంది, ఖండిస్తుంది. మరణించినవారు- సజ్జనులైన కావచ్చును. దుర్జనులైన కావచ్చును. వారు పునీతులు కావచ్చును. పాపాత్ములు కావచ్చును. వారెవరై యున్నప్పటికిని బ్రతికియున్న వారికి మరణించిన వారికి మధ్య ఎట్టి సంభాషణ ఉండకూడదు. ఆత్మ జీవులు దేవునికి ప్రార్థన చేసికొనవచ్చును. కేవలము దేవునికి మాత్రమే ఆ యాత్మలు మొర పెట్టుకొనవచ్చును" అని అతడన్నాడు** (James White, Answer to Catholic Claims -A Discussion of Biblical Authority (Mass: Crowne Publications, Inc 1990, p. 126).

పవిత్ర గ్రంథం ఖండించేది మంత్ర విద్యను. మృతులను ఆవాహనం చేసి జోస్యము చెప్పు విద్యను బైబులు నిషేధిస్తుంది. ఇంద్రజాలము, సమ్మోహవిద్య వాడటం – తప్పు అని దేవుడు తన

ప్రవక్తల ద్వారా గట్టిగా చెప్పాడు. అట్టి మాంత్రిక విద్య వాడుకను ప్రభువు నిరాకరించాడు. యెషయా ప్రవక్త ద్వారా దేవుడు యిస్రాయేలు ప్రజలతో ఇట్లు సంభాషించాడు:

**“నేను ఈజిప్టు దేశపు శక్తిని**
**సన్నగిల్లిపోవునట్లు చేయుదును.**
**ఈజిప్టు దేశీయుల ఆలోచనలు**
**వమ్మగునట్లు చేయుదును.**
**వారు విగ్రహములను, మాంత్రికులను**
**సోదె చెప్పువారిని, మృతులను ఆవాహము చేయువారిని సంప్రతింతురు” అని (యెష 19:3).**
**ఈజిప్టు దేశీయుల మధ్య అప్పటికే**
**ఎక్కువ ప్రచారంలో ఉన్న మంత్ర విద్యను**
**ప్రభువు నిశితంగా ఖండించాడు.**
**ఈ మాంత్రికులు తమ మంత్రశక్తి చేత మృతులను పిలుస్తుంటారు. వారితో సంభాషించినట్లుగా నటిస్తుంటారు.**
**దీనిని ప్రభువు పూర్తిగా త్రోసిపుచ్చాడు.**

ద్వితీయోపదేశకాండం కూడ ఈ విషయాన్ని ఇట్లు పేర్కొన్నది:

**“మీరు, మీ ప్రభువైన దేవుడు**
**మీకు ఒసగు దేశమున వసించునపుడు**
**అచటి జాతుల జుగుప్సాకరమైన**
**ఆచారములను అనుకరింపవలదు.**
**మీ బిడ్డలను అగ్నిలో దహనబలిగా అర్పింపరాదు.**
**మీరు శకునములు చెప్పింపు కొనకుడు.**
**జ్యోతిష్కులను సంప్రదింపకుడు.**
**చేత బడులు చేయింపకుడు.**
**మంత్ర తంత్రములు ఉపయోగించుకొనకుడు.**
**మృతులను సంప్రతించి, భూతములను ఆవాహనము చేయింపకుడు.**
**ఇట్టి కార్యములను చేయువానిని**
**ప్రభువు ఏవగించు కొనును.**
**ఇట్టి హేయమైన పనులు చేయువారు కనుకనే- ప్రభువు అన్యజాతులను మీ చెంత నుండి వెళ్లగొట్టుచున్నాడు.**
**మీ మట్టుకు మీరు ప్రభువును**
**పూర్తిగా విశ్వసింపుడు” (ద్వితీ. 18:9-13).**

కావున - ప్రభువు తాంత్రికమైన మంత్ర విద్యను వినియోగించి, భూతములను ఆవాహనం చేయు మోసకరమైన విధానాలపై ఆధారపడ కూడదని గట్టిగా హెచ్చరించి, ఆదేశించాడు. గారడి చేయు, మాయ చేయు విధానాలను ప్రభువు ఖండించాడు. ఆనపెట్టి ప్రార్థించటం, మానవాతీత శక్తులను మంత్ర ప్రార్థనాదుల ద్వారా ఆవాహనం చేయుటను ప్రభువు తీవ్రంగా నిరసించాడు. మాంత్రికుడు, ఇంద్రజాలికుడు, భూతవైద్యుడు, గారడీవాడు, మహిమలు చూపువాడు అను విభిన్న పేర్లతో పిలువబడువారు చేయు మాయతో కూడిన క్రియలను ప్రభువు నిషేధించాడు. అట్లు చేయుట తగదని త్రోసిపుచ్చాడు. అసామాన్యములగు గ్రహణ శక్తులు తనకు కలవని చెప్పి, వాటి ఫలితములను ఇతరులకు తెల్పువారిని నమ్మరాదని ప్రభువు ఆదేశించాడు. వీటిని బైబులు ఖండిస్తుంది. అంతే గాని-పునీతులకు విజ్ఞాపన ప్రార్థనలు నిర్వహింప రాదని పవిత్ర గ్రంథం తెలియజేయదు. ఈ

మాంత్రిక విద్యను – విశ్వశ్రీసభ మహానేరమని ఏనాడో ప్రకటించింది. చచ్చిపోయినవారి ఆత్మలతో మాట్లాడేశక్తి నాకు ఉందని చెప్పి ప్రజలను మాయచేసే వారిని గూర్చి బైబులు అప్రమత్తం చేస్తుంది.

ఈ మాయమంత్ర విద్యకును, క్రైస్తవులు – పునీత మాతయగు మరియమాతకును, పునీతుల కును చేసే విజ్ఞాపన ప్రార్థనలకును ఎలాంటి పోలికగానీ, ఎలాంటి సంబంధముగానీ లేనే లేదు. మనము ఈ ప్రార్థనల ద్వారా మృతుల ఆత్మలను ఆవాహనం చేయుటలేదు. లేక– మనం ఎవరిని మాయ మంత్రములతో మోసగించుటలేదు. అక్రమమైన నేర్పును ఉపయోగించి ఏ వ్యక్తిని లోబరచుకొనుట లేదు. దేవునికిగానీ, దేవదూతలకు గానీ, లేక – పునీతులకుగానీ మనం సమర్పించు ప్రార్థనలు – ప్రార్థించేవానిలో మార్పును తెస్తాయే గానీ, మన ప్రార్థనలను ఆలకించేవారిని అవి మార్చలేవు.

జేమ్స్ వైట్ లాగా దుస్సాహసం చేసి – "మృతుల కును, జీవితులకును మధ్య ఎట్టి సంబంధముగానీ, సంభాషణంగానీ జరుగకూడదు" అని అనటం సరికాదు. వైట్ అనేదే వాస్తవమైతే – మరి క్రీస్తు ప్రభుని పరిస్థితి ఏమిటి? ఆయన కూడ దోషి యేనా? లూకా వ్రాసిన సువార్త గ్రంథంలో ఇట్లు ఉన్నది (9:29 – 3):

**"యేసువు ప్రార్థన చేసికొనుచుండగ ఆయన ముఖరూపము మార్పుచెందెను.**
**యేసు వస్త్రములు తెల్లగా ప్రకాశించెను.**
**అప్పుడు ఇరువురు పురుషులు అతనితో సంభాషించు చుండిరి.**
**వారిలో ఒకరు మోషే.**
**మరొకరు ఏలీయా.**
**వారిద్దరు మహిమతో కనిపించిరి.**
**యేసు యెరూషలేములో మరణింప వలసిన విషయమును గురించి ముచ్చటించుచుండిరి."**

ద్వితీయోపదేశకాండం ప్రకారం 34:5, మోషే మరణించాడు. అయినప్పటికిని యేసువు మోషేతో సంభాషిస్తూ ఉన్నాడు. ఏలియాతో కూడ ప్రభువు సంభాషించాడు. మానవచరిత్రలో అత్యంత ప్రాముఖ్యం గల ఘట్టమును గూర్చి ఆయన వారితో ముచ్చటించాడు. మానవుల పాపవిమోచనం కొరకు యేసు యెరూషలేములో మరణింప వలసిన సంగతిని గురించి వారు చర్చించారు. మరి యేసువే ఈ లోకాన్ని వీడిన వారితో సంభాషిస్తే మృతులతో సంభాషించటం నిషిద్ధం అని, దానిని బైబులు ఖండిస్తుంది అని, వైట్ ఎట్లు చెప్పగలడు? అతడు యేసు క్రీస్తులో కూడ తప్పు పడుతున్నాడా? జేమ్స్ వైట్, యేసు క్రీస్తును మించిన విజ్ఞాన ప్రజ్ఞ కలవాడా?

"మానవ ఆత్మజీవులు దేవునికి, కేవలం దేవునికి మాత్రమే మొరపెట్ట వచ్చును" అని వైట్ ఒప్పు కొన్నాడు. ఇతడు ఇట్లు భావించటానికి కారణం ఇతడి భావాలు పూర్వ నిబంధనపు భావాలు. పూర్వ నిబంధన కాలపు ప్రజలు తమ కంటెను ముందు మరణించిన తమ ఆప్తుల కొరకు ప్రార్థించలేదు.

ఎందుకంటే – ఇంకా అప్పటికి క్రీస్తు సిలువపై మరణించలేదు. మృతులకు ఉత్థాన భాగ్యం ప్రకటింపబడలేదు. అందుచేత – వారి మృతులు వారి ప్రార్ధనలను వినే స్థితిలోగానీ, వారి ప్రార్ధనలకు బదులు పలికే పరిస్థితిలోగానీ ఉన్నారో లేరో వారికి తెలియదు. పూర్వ నిబంధ నపు దైవ ప్రజలకు మరణానంతర జీవితమును గూర్చి – సరియైన అవగాహనం లేదు. క్రీస్తు శ్రమలు, మరణం, ఉత్థానం తరువాత మాత్రమే మరణా నంతర ఉత్థాన జీవితముపై సరియైన అవగా హనం కలిగింది. క్రీస్తు ప్రభువే ఈ ఉత్థాన జీవితమును గూర్చి సరియైన జ్ఞానమును మనకు దయచేశాడు. ఉత్థాన జీవితమును గూర్చి స్పష్టతను దయచేశాడు, వివరించాడు.

మరణించిన విశ్వాసులతో క్రీస్తు సంభాషించుట ద్వారా ఉత్థాన జీవితం గూర్చి ఆయన క్రొత్త సత్యమును, దివ్యశ్రుతిని వెల్లడించాడు. ఎరిక్ స్వెండ్సేన్కు కూడ ఈ సత్యం బాగ అర్థమయ్యింది. అతడు ఇట్లు వ్రాశాడు: "క్రీస్తు దివ్యరూపధారణం అను సంఘటనం – అలౌకిక భవిష్యత్ జీవిత మునకు సంబంధించిన దర్శనం. దీనిని దైవ తనయుడే స్వయముగ చిత్రీకరించి, ప్రత్యక్షంగా చూపించాడు. తన అపోస్తలులకు భవిష్యత్ జీవితపు మహిమను గూర్చి క్షణిక దర్శనాన్ని, అనుభవాన్ని దయచేశాడు. ఆ జీవితమును రుచి చూపించాడు.

దీనిని క్రీస్తే స్వయంగా చిత్రీకరిస్తే, ఆయనే దీనిని ప్రారంభించినట్లు గదా! కావున, మనకు మన మృతులతో ఎట్టి పొత్తు లేదు అనే వాదనం సముచితమైనది కాదు.

ఇది వినిన తరువాత – కొంతమంది మరల క్రొత్త వాదనకు దిగుతారు. "యేసువు దేవుడు గనుక ఆయన అట్లు చేయగలడు. ఏదైనా చేయగలడు" అని అంటారు. క్రీస్తు దేవుడు అనుట వాస్తవమే. కాని, ఆయన సంపూర్ణ మానవుడు కూడ. ఆయన చేసినట్లు మనమును చేయాలని మనలను ఆయనే ఆదేశిస్తున్నాడు. మనము ఆయనను అను సరించాలి. కనుకనే కతోలికులు క్రీస్తును అను సరిస్తూ మరియమాతకును, పునీతులకును తమ మొరలను వినిపిస్తారు. వీరితో సంభాషిస్తూ ఉ ంటారు. కతోలిక విశ్వాస ప్రమాణములో – "పునీతుల సంబంధ ప్రయో జనమును విశ్వసించు చున్నాను" అని చెబుతాము గదా! అట్టి విశ్వాసం లోపించిన వారికి మన విశ్వాస ప్రమాణం సుబోధకం కాదుగదా!

దైవప్రేరణతో హెబ్రీయుల లేఖను వ్రాసిన రచయిత "నూత్న నిబంధనము"ను గూర్చి వ్రాస్తూ, ఈ "నూత్న నిబంధనం" "ప్రాత నిబంధనం" కంటెను ఎన్నో రెట్లు ఉన్నతమైనదని వెల్లడించాడు:

**"స్పర్శచే గ్రహింప గలిగినట్టియు**
**మంటలను వెలి జిమ్ముచున్నట్టి కొండకును,**
**అగ్నికిని, కారు మేఘమునకును,గాఢాంధ**
**కారమునకును, తుఫానునకును,**

**బాకాధ్వనికిని మీరు వచ్చి యుండ లేదు.**
**ఆ వాణిని వినిన ప్రజలుఇంకొక్క మాట యైనను**
**వినవలసిన అవసరము లేకుండ చేయుమని**
**వేడుకొనిరి....**
**దానికి బదులుగా మీరు సియోను**
**పర్వతమునకును, వేలకొలది దేవ దూతలతో కూడిన**
**సజీవ దేవుని యొక్క నగరమగు**
**దివ్యమైన యెరూషలేమునకు వచ్చితిరి.**
**పర లోకమున పేర్లు వ్రాయబడిన**
**దేవుని ప్రథమ పుత్రుల సమావేశమునకు**
**మీరు వచ్చితిరి. మనుజులకు అందరకును**
**తీర్పరియగు దేవుని వద్దకును**
**పరిపూర్ణులుగ చేయబడిన**
**నీతిమంతులైన వారి ఆత్మల వద్దకును మీరు వచ్చితిరి.**
**క్రొత్త నిబంధనకు మధ్యవర్తి అయిన యేసు వద్దకును**
**మీరు వచ్చితిరి" (హెబ్రీ 12:18-16, 22-24).**

ప్రాత నిబంధనములో విశ్వాసులు దేవుని సమీపించేవారు. కాని, భయకంపితులై ప్రభువు చెంతకు వచ్చేవారు. కానీ, నూత్న నిబంధనములో విశ్వాసులు దేవుని యొక్క నగరమైన యెరూషలేము వద్దకును, దేవదూతల వద్దకును దేవుని ప్రథమ పుత్రులు సమావేశము నకును వచ్చిరి అని చెప్ప బడినది. అదే రీతిగా-మనము ప్రార్థన చేయు నపుడు - దేవుని చెంతకును, యేసువు చెంతకును, దేవదూతల చెంతకును, నీతిమంతులును, పరి పూర్ణులును అయిన పునీతుల చెంతకును అనగా నిష్కళంక కన్యమాతయగు మరియమాత చెంతకును చేరుకొనుచున్నాము.

దివికిని భువికిని మధ్య కొనసాగుచున్న సంభాష ణమును దర్శన గ్రంథం చక్కగా వివరించినది:

**"ఇరువది నలుగురు పెద్దలు**
**ఆ గొఱ్ఱెపిల్ల మ్రోల నేలవాలిరి.**
**వారందరును వీణలను ధరించి**
**బంగారు పాత్రలలో ధూపములను**
**అర్పించు చుండిరి.**
**అవి దైవ ప్రజల ప్రార్థనలు....**
**పెద్దలు సాగిలపడి పూజించిరి"**
**(చూ. దర్శ 5:8-14).**

**ఈ "పెద్దలు" విశ్వాసుల ప్రార్థనలను**
**దేవునికి సమర్పిస్తూ ఉన్నారు.**
**ఈ అర్పణమునకు భూమినుండి దివికి**
**ఎగసిపోయిన ధూపము సంకేతముగా ఉన్నది.**
**పెద్దలు మన ప్రార్థనలను స్వీకరిస్తున్నారు గనుక**
**ఈ విజ్ఞాపనలు,**
**భూమి మీద జీవిస్తున్న విశ్వాసులు**
**స్వర్గంలో ఉన్న పునీతులకు సమర్పించిన**
**వినతులేనని మనకు తెలుస్తుంది.**
**కనుక పరలోక దర్శనములో "పెద్దలు"**
**ధూపంతో పాటు సమర్పించిన ప్రార్థనలు మన నుండి**
**వారు ఆలకించిన మొరలే అనేది సుస్పష్టం.**

కనుక - "మరియమాతకు గానీ, పునీతులకు గానీ మొరపెట్టటం నిషిద్ధం. అది బైబులు బోధలకు విరుద్ధం" అనేది పచ్చి అబద్ధం.

❀❀❀



# దేవుని పుత్రిక చిన్న తెరేసమ్మ జీవగాథ

- రెవ. ఫా. జంగా రాజేష్ , సహాయగురువు,గుణదలవిచారణ

**ఉపోద్ఘాతం :**

పునీత చిన్న తేరేసమ్మ పేరు వినగానే గుర్తుకు వచ్చేది: మంచితనం, విధేయతకు మారు పేరు, ఆమె మట్టిలోని మాణిక్యం. ఈ విధంగా చెప్పు కుంటూ పోతే చాలా సులక్షణాలు ఉన్నాయి. పదకొండవ భక్తినాధ పాపుగారు 'ఆమెను దేవుని వాక్య వికాసం అని, ఆధ్యాత్మిక జీవితానికి నాంది పలికే ఒక గొప్ప దైవ సేవకురాలు' అని తెలియ జేసాడు. దేవుని రక్షణ మార్గమును, దైవప్రజలకు దైవ మార్గం విలువలను కలిపే దేవుని ఉత్తమ సేవకురాలు పునీత చిన్న తేరేసమ్మ.

ఆమె చిన్న పనులను సహితం ఎంతో శ్రద్ధతో చేసింది. ఎదురుగా వచ్చిన అనేక వేదనలను అలుపెరుగుగాని పోరాట ప్రతిమతో ఆమె విజయమును సాధించింది. ప్రతీ పనిని ఒక తపస్సులా చేసే ఒక మౌన ముని ఆమె. ఆమె తప్పు చేయకపోయినా ఎదుటివారితో వాదించ కుండా, తనే స్వయంగా క్షమాపణ అర్ధించు త్యాగజీవి. క్షమాపణ అడిగినంత మాత్రమున తప్పు చేసి నట్లు కాదు, క్షమాపణ అర్థించడంలో మనశ్శాంతి ఉందని తెలుపు గుణవంతురాలు. తన మఠములో ఆమె చేసే ప్రతి పనిలో ఆసక్తి కనబరచి, చిరుమందహాసమును ప్రదర్శించు ఒక విశ్వాస మఠవాసి. ఆమె చేయు పనులలో ఆమె చూపిన ఈ నిస్వార్ధ గుణమే ఆమెను శ్రీసభలో ఆకాశమంత ఎత్తుకు తీసుకొని వెళ్ళాయి. ఎన్నో గొప్ప

కార్యములు చేసాము అన్నది ముఖ్యము కాదు, చేసే ప్రతీ కార్యమును ప్రేమతో చేసామా లేదా అనేది మాత్రమే ముఖ్యము చిన్న తేరేసమ్మ తన జీవిత సాక్ష్యముద్వారా నేర్పుతుంది.

పునీతులు కావాలంటే గొప్ప చదువులు చదివితే సరిపోదు, ఘనమైన యాత్రలు చేస్తే సరిపోదు. రోజూవారి పనులను శ్రద్ధతో, సహనంతో చేసి, దేవుని సంతోషపెట్టాలి. మన పనులలో మన ఆలోచన కాదు, దేవుని ఆరాధన కనిపించాలి, మన చేతలలో మన ఆనవాలు కాదు, దేవుని ఆజ్ఞ కనిపించాలి. ఇటువంటి కోవకు చెందినదే పునీత చిన్న తేరేసమ్మ. ఆమె స్వలమైన పనులు నిర్వహించినప్పటికీ అందులో దేవుని సంకల్పమును వెదికింది. ప్రతి నిత్యం ఆమె దైవనామ స్మరణం చేస్తూ, తనను తాను దేవునికి అంకితం చేసుకుంది. ఇందులోనే ఆమె పవిత్రత దాగిఉంది. దీనిని మనం చిన్న తేరేసమ్మ చిన్న మార్గం అంటాము. తెరేసమ్మ ముఖ్య లక్ష్యం: విశ్వాసమును ప్రేమను ఒక పవిత్ర మార్గంగా నేర్పించడం.

చిన్న తెరేసమ్మ ఈ లోకములో ఇరువది నాలుగు సంవత్సరాలు మాత్రమే జీవించింది. ఈ స్వల్ప కాలములోనే అనంతమైన పవిత్రతను సాధించింది. దేవుని పుత్రికగా తన జీవితమును మలచు కుంది. తన అనారోగ్యంలో, తన అనామక జీవితంలో కూడా నిరుత్సాహ పడకుండా సమస్తమును ప్రభు హస్తాలలో ఉంచింది. ఈనాడు యావత్తు శ్రీసభ ఆ పుణ్యమూర్తి పండుగను కొనియాడుతుంది ముందుగా మీ అందరికీ గుణదల మాత పుణ్యక్షేత్రం తరపున పునీత చిన్న తెలిసమ్మ గారి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

**పునీత చిన్న తెరేసమ్మ కుటుంబం**

తెరేసమ్మ తండ్రి పేరు లూయిస్మార్టిన్, మార్టిన్ తండ్రి ఫ్రాన్దేశ సైన్యంలో ఒక ఉన్నత అధికారి, మిలిటరీ కుటుంబం అంటే ఒక క్రమ శిక్షణ ఉంటుంది, వృత్తి పట్ల భక్తి ఉంటుంది. అదే అలవాటు మార్టిన్ కు కూడా అబ్బింది. అయితే మార్టిన్కు స్వభావ రీత్యా ఒంటరితనం, మౌనం అంటే చాల ఇష్టం. అందుకే ఇరువది సంవత్సరాల వయసులో తన జీవితమును ప్రార్ధనలోనూ, ధ్యానములోనూ, తపోక్రియలలోనూ గడపదలచి, ఒక సన్యాసమఠంలో చేరాలని ప్రయత్నించాడు. కాని ఆయన కోరిక ఫలించలేదు. ఇక ఏమి పాలుపోక తనవృత్తిగా గడియారాలు బాగు చేయడంపై దృష్టి నిలిపాడు. మార్టిన్ ఎంతో విశాల మైన హృదయం కలిగిన వ్యక్తి. చాలా నిజాయితీ పరుడు, జీవితాంతం బ్రహ్మచారిగా జీవించాలని ఆశించాడు. అయితే ముప్పది ఏళ్ళ వయసులో సెలీ అను స్త్రీతో ప్రేమ వివాహం జరిగింది. కాని వీరి సంసారజీవితం అంత సాఫీగా సాగలేదు. ఒడిదుడుకులు, ఎత్తుపల్లాలు, కష్ట నష్టాలు చాలా ఎదురయ్యాయి.

వారి సంసార జీవితం గురించి తెలుసుకుంటుంటే ఒక మహా కవి చెప్పిన మాటలు గుర్తుకు వస్తున్నాయి: 'మానవుడు కాళ్ళు తడపకుండా మహాసంద్రాలనైనా దాటగలడేమోగాని, కన్నీటి బొట్టు రాల్చకుండా సంసారాన్ని ఈదలేడు.' సెలీ ఎంతో భక్తిమంతమైన స్త్రీ. ప్రార్ధన క్రైస్తవ సాంప్రదాయమును చక్కగా పాటించేది. ఆమె భక్తి కారణంగా తన సంతానంలో నలుగురు అనగా పౌలిన్, లియోన, సెలీన, తెరెసా ప్రభునకు తమ జీవితాలను సమర్పించుకున్నారు.

పునీత చిన్న తెరేసమ్మ బాల్యం, విద్యాభ్యాసం పునీత చిన్న తెరేసమ్మ ఫ్రాన్స్ దేశంలో అలెన్సో నగరంలో జనవరి 2వ తేదీన 1873వ సంవత్సరంలో మార్టిన్ సెలీ దంపతులకు జన్మించింది. బాల్యంనుండి దేవుని గురించి ఆలోచించేది, ఆయన సన్నిధిలో గడిపేది, దైవ భయం కలిగి నడుచుకునేది. తల్లిదండ్రుల గారాల పట్టి. నలుగురు అక్కలకు ముద్దుల చెల్లి. జన్మించిన రెండవరోజునే తెరెసాకు జ్ఞానస్నానమును ఇప్పించారు. అమ్మ అనురాగం, నాన్న మమకారం, అక్కల ఆప్యాయత ఇవే ఆమె ప్రపంచం. తల్లికి తెరెసా అంటే చాల ఇష్టం. బంగారంలాంటి హృదయం, దేవదూత ముఖఛాయ ఆమె స్వంతం. సెలీ తన కూతురు తెరెసాకు దేవునిపై భయ భక్తులను నేర్పింది. తన బాల్య జ్ఞాపకాలనుగూర్చి తన స్వీయ చరిత్రలో ఈ విధంగా రాస్తుంది పునీత తెరేసమ్మ: "నేను ప్రేమానురాగాలతో పెంచబడుటను ప్రభువు కోరుకున్నాడు. నా బాల్య జ్ఞాపకాలన్నీ చిరునవ్వుల మయమే. దేవుడు నా చుట్టూ ప్రేమను సృష్టించ డమే కాక, నా చిన్న హృదయంలో ఆప్యాయత అనురాగాలను నాటాడు. నేను అమ్మను నాన్నను ఎంతో ప్రేమించాను. వారిపట్ల నా ప్రేమను చూపించడానికి ఎంతగానో ప్రయత్నించాను." 1877వ సంవత్సరం ఆగష్టు 28వ తేదీన భర్త ఒడిలో సంతృప్తిగా కన్ను మూసింది తెరెసా తల్లి సెలీ. ఆమె మరణం వారి కుటుంబానికి తీరని లోటును మిగిల్చింది. తన తల్లి మరణించు నాటికి తెరెసా వయసు నాలుగు సంవత్సరాలు, తెరెసాతల్లి మరణాన్ని మౌనంగా భరించింది.

1886వ సంవత్సరంలో ఆమె తండ్రి మార్టిన్ ఇంటివద్దనే శ్రీమతి పపేను అను ఉపాధ్యాయు రాలిని నియమించి చదువు చెప్పించాడు. తెరెసాకు ఆ పాటశాలకు వెళ్ళడం ఇష్టం లేదు. అందుకే ఆమె తండ్రి ఈ నిర్ణయాన్ని తీసుకున్నాడు. ఈ నిర్ణయం చాలా ఉత్తమమైనది అని తర్వాత రుజువైంది. ఆ ఉపాధ్యాయిని దగ్గర సుమారు 11 సంవత్సరాలు విద్యను అభ్యసించింది. తర్వాత ఆమెకు 15 సంవత్సరాలు వచ్చుసరికి ఆమె పాఠశాల పద్దతి చదువును మాని వేసింది. అయితే ఆ కాలంలో నార్మండి రాష్ట్రాలలో సాధారణంగా బాలికలు చదివే చదువు పూర్తి చేసింది.

పునీత చిన్ని తెరేసమ్మ దివ్యసత్ప్రసాదమును స్వీకరించుట 1884 వ సంవత్సరం మే నెల 8వ తేదీన తెరెసా, పాఠశాలలో మఠకన్యలు, ఇంటి దగ్గర అక్కలు, తెరెసాను ఈ గొప్ప దినమునకు సిద్ధం చేయ మొదలు పెట్టారు. తెరెసాకు వేదసత్యాలపై గల జ్ఞానానికి ఆశ్చర్యపడిన విచారణ గురువు ఆమెను చిన్న పండితురాలు అని ముద్దుగా పిలిచేవాడు. తాను దివ్యసత్ప్రసాదం స్వీకరించు సరికి తెరెసా వయసు 11 సంవత్సరములు. నాలుగు సంవత్సరాల వయసునుండే అప్ప రూపంలో ఉన్న యేసును స్వీకరించాలని ఆరాటం.

దివ్య సత్ప్రసాదం స్వీకరించడానికి ముందు మూడు రోజుల వడకం. మొదటి సారిగా ఇల్లు విడిచి బయట ఉండవలసి వచ్చింది. ఆ మూడు రోజులు కాన్వెంట్ లోనే పడుకోవాలి. తెరెసా ఆరోగ్య పరిస్థితిని బట్టి ఆమెను జాగ్రత్తగా చూసుకోమని నాన్న, అక్కలు మఠకన్యలను బ్రతి మాలారు. తెరెసాను రోజూవచ్చి చూసే అనుమతిని కూడా పొందారు. యేసును త్వరగా తన స్వంతం చేసుకోవాలని ఎంతో తపించింది, ఆత్రుతతో ఎదురు చూసింది. ఆమె హృదయం ఎంతగానో పరవశించిపోయింది. ద్రాక్షారసంలో నీటి చుక్కలా దివ్యసత్ప్రసాదమును స్వీకరించిన ఆ పవిత్ర అనుభవం గూర్చి తెరెసా ఇలా అంటుంది: “యేసు ప్రభుని ఆ మొదటి ముద్దు ఎంతో మధురమైనది. ఎంతో ప్రేమతో ఇచ్చిన ముద్దు అది. ఆ క్షణంలో ఆయన నన్ను ఎంతో ప్రేమిస్తున్నాడను అనుభూతిని పొందాను.” ఆ అనుభూతికి సమాధానంగా “యేసు నీవంటే నాకెంతో ఇష్టం. నీ కోసం నేను పూర్తిగా సమర్పించుకుంటాను'' అని నేను వాగ్దానం చేసాను. ఆరోజు తెరెసా ద్రాక్షావల్లిలో రెమ్మలా, ద్రాక్షారసంలో నీటి చుక్కలా యేసులో మమేకం అయ్యింది. ప్రభువును తన హృదయంలో స్వీకరించాను అని తెరెసా విశ్వసించింది. తల్లిదండ్రుల భక్తితో కూడిన పెంపకం, అక్కల ప్రేమ మధ్య దేవాలయంలాంటి ఇంట్లో తెరెసా పెరిగింది. చిన్ననాటి నుండే ఆమె ఒక పవిత్రజీవితం జీవించింది. అందుకే ఒక చిన్న పొరపాటు చేయ డానికి కూడా భయపడేది. క్రీస్తువలె జీవించడానికి ప్రతినిత్యం ప్రయత్నించేది.

ఆమె 1884వ సంవత్సరం జూన్ 14వ తేదీన భద్రమైన అభ్యంగనం స్వీకరించింది. భద్రమైన అభ్యంగనంలో పరిశుద్ధాత్మను పొందిన క్షణం నుండి దైవ ప్రేమలో నూతనంగా జన్మించిన తెరెసా జీవితాంతం వరకు వేదనలను కష్టములను తన అంతరంగంలో మోస్తూ కూడా ప్రశాంతతను ఆనందమును ఎన్నడూ కోల్పోలేదు. తానే స్వయంగా ఈ సంగతిని ఆత్మకథలో తెలుపుతుంది. తన తల్లి మరణం తర్వాత తనకు అమ్మలాంటి పౌలిన్ అక్క కార్మెల్ మఠం చేరిన దగ్గర నుండి

తన జీవితాన్ని కూడా ప్రార్ధనకై సమర్పించుకోవాలని కోరుకుంది. నెమ్మదిగా తను కూడా కార్మెల్ సభలో చేరాలని ఆశించింది. 1887వ సంవత్సరంలో మే 29వ తేదీ పెంతెకోస్తు పండుగ రోజున తన ఆకాంక్షను తన తండ్రికి వెల్లడించాలని, నాన్నను ఒప్పించడానికి అవసరమైన ధైర్యమును, శక్తిని దయచేయమని అపోస్తులులందరికి మొర పెట్టుకుంది. తన కుటుంబ సభ్యులందరూ తన సంకల్పమును, తన నిర్ణయమును అంగీకరించారు. ఆ తరువాత 1888వ సంవత్సరం జనవరిలో సభలో చేరమని పదమూడవ లియో పాపుగారి అధికార ఉత్తరం వచ్చింది. కాని ఏప్రిల్ 9న రమ్మని కార్మెల్ సభ వారు ఆదేశించారు.

ఆ మూడు నెలలు ఇంటిలోనే ఉండి ఏప్రిల్ 8న కార్మెల్ సభలో చేరింది. అక్కడ ఆమె అన్ని నేర్చుకుంది. తన జీవితానికి తానే చుక్కానియై నడిపించుకుంది. ఆమె జీవితధ్యేయం: పాపాత్ముల ఆత్మలు నరకాగ్నికి వెళ్ళకుండా వారిని తన ప్రార్ధన ద్వారా సంరక్షించడం, మరియు గురువుల పవిత్రత కొరకు ప్రార్ధించడం.

**పునీత చిన్న తెరెసా చివరి క్షణములు**

అతి చిన్న ప్రాయములోనే తెరెసాకు క్షయరోగం వచ్చింది. అయినా ఆమె ముఖంలో చిరునవ్వు మాత్రం ఎప్పటికీ చెరిగిపోలేదు. తనకు మరణం ఆసన్నమైనది అర్ధం చేసుకుంది కాబోలు, "నా పరలోక జీవితాన్ని భూలోక వాసుల మేలుకోసమే ఉపయోగిస్తాను. నా మరణానంతరం రోజాపూల వర్షం కురిపిస్తాను. ప్రపంచం అంతా నన్ను అభిమానిస్తారు" అని ప్రవచించారు. 1877 సంవత్సరం జూలై 30న ఆమె కడపటి సంస్కారం అవస్థ అభ్యంగనం స్వీకరించింది. 1897 సంవత్సరం ఆగష్టు 16 తేదీన రక్తం కక్కుకున్నట్లు ఉంటే, సత్ప్రసాదం జ్ఞాన విధంగా లోకొనింది. 1897 సెప్టెంబర్ 30న సాయంత్రం 7 గంటలకు ఆమె పరమపదించింది. మరణానంతరం చిన్న తేరేసమ్మ ఒక మఠ కన్యకు దర్శనమై 'నా సమాధిని తెరువండి, నా అస్తికల ద్వారా అనేక అద్భుతాలు జరుగుతాయి' అని చెప్పి అంతర్ధానమయ్యింది. ఆమె చెప్పినట్లుగానే 1910 సంవత్సరం సెప్టెంబర్ 5న ఆమె సమాధిని తెరిచి చూసారు, ఆమెను ప్రార్ధించిన వారు ఎందరో అద్భుతంగా అనేక మేలులు పొందారు. 11వ భక్తినాథ పాపుగారి ద్వారా 1923లో ధన్యత పట్టాను, 1925లో పునీత పట్టాను ఇచ్చి శ్రీసభ ఆమెను గౌరవించింది. 1927 సంవత్సరంలో 'చిన్న తెరేసమ్మ తన ప్రార్ధన, ఆదర్శం, తర్ఫీదు ద్వారా వేదవ్యాపకంలో పునీత ఫ్రాన్సిస్ శౌరీ వారంతటి గొప్పవారు' అని పరిశుద్ధ పాపుగారు బిరుదును కొనియాడారు. ఆమెను ప్రార్థిద్దాం. ఆమె వలె జీవించుదాం. దేవుడు మనలను దీవించునుగాక! ఆమెన్.



# నూతన నిబంధనలో మరియతల్లి

గత సంచిక తరువాయి

- బ్రదర్, వంపుగళ్ల ప్రదీప్ కుమార్, పవిత్రాత్మసభ

**"తొలిచూలు మగబిడ్డ" :** యేసు, మరియ యొక్క తొలిచూలు మగబిడ్డ. యూదుల ఆచారం ప్రకారం తొలిచూలు బిడ్డకు కొన్ని హక్కులు, బాధ్యతలు ఉంటాయి. తొలిచూలైన ప్రతి మగ సంతతి దేవునికే సొంతమని భావించబడేది (నిర్గమ 13:12-15; ద్వితీయో 21:15-17). యేసు జన్మించక ముందు మరియకు మరేబిడ్డలు లేరన్నది నిస్సందేహము. యేసు "తొలిచూలు మగబిడ్డ" అని పేర్కొన్నంత మాత్రాన మరియకు అంతకు ముందు గానీ, ఆ తర్వాత గానీ వేరే బిడ్డలు ఉన్నారని భావించనక్కర్లేదు. "తొలిచూలు మగబిడ్డ" అన్న పదం కేవలం యూద సంప్రదాయంలో ప్రత్యేకించి వాడ బడే ఒక పలుకుబడి మాత్రమే.

"పొత్తిగుడ్డలలో చుట్టి పశువుల తొట్టిలో పరుండ బెట్టెను." : బిడ్డ పుట్టిన తర్వాత సర్వసాధారణంగా బిడ్డను గుడ్డలతో చుట్టూ కప్పి ఉంచుతారు. బిడ్డకు చలిగాలి తగిలి జబ్బు కలిగించకుండా ఉండేందుకు అలా చేస్తారు. ("గుడ్డతో కప్పినన్ను శ్రద్ధతో పెంచారు" జ్ఞాన 7:47). ఏ తల్లి అయినా మొదట చేసేది ఇదే. అలా చేయనట్టయితే ఆమె తన బాధ్యతను విస్మరించినట్టే అవుతుంది. సత్రంలో చోటుదొరకనందువల్ల వారు ఒక పశువుల కొట్టంలో తలదాచుకోవలసి వచ్చింది. అందుకే ఎవరి సహాయం పొందకనే మరియ ప్రసవించింది. అలాగని మరియ ప్రసవవేదన అనుభవించలేదని, ఏ కష్టమూలేక అద్భుతవిధంగా ప్రసవించిందని చెప్పటం తప్పు. ఆమె అందరు తల్లుల వలెనే ప్రసవ సమయంలో వేదన

అనుభవించి ఉంటుందని చెప్పటంలో తప్పులేదు. తల్లికి బిడ్డకూ మధ్య ఉండే ప్రేమ పాశానికి మూల సంకేతాలే ఇవన్నీను.

**"అంతయు తన మనస్సున పదిలపరచుకొని మననం చేయుచుండెను":** దైవకుమారుని దర్శించిన గొల్లలు, దేవుని స్తుతించి ఇతరులకు ప్రకటించారు. వాటిని విన్నవారు ఆశ్చర్యపడ్డారు. మరియమాత ఈ విషయాలన్నింటినీ తన మనసున పదిలపరచుకొని ధ్యానించింది.

దేవుని వాక్యమును విన్న వారు తమతమ వ్యక్తిత్వాలకు తగ్గట్టు ప్రవర్తించారు. పాత నిబంధనలో యోసేపు కన్న కలలను అతని తండ్రి తన మనసున పదిల పరచుకొని ధ్యానించాడు. (ఆది 37:11).

తన కలల తాత్పర్యాన్ని దానియేలు ద్వారా తెలిసి కొనవచ్చిన బాబిలోను రాజైన నబుకద్నెజర్ వాటన్నిటిని మనసున వుంచుకొని ధ్యానించాడు.. (దానియేలు 4:28) ఏమి జరుగుతుందోనని తెలుసుకోడానికి ఆరాట పడ్డాడు.

మరియమాత, తాను వినిన, చూచిన విషయాలన్నిటినీ, అంటే యేసు జన సంఘటనలనన్నింటినీ తన మనసులోనే వుంచుకొని ధ్యానిస్తూ, దేవుని చిత్తాన్ని గ్రహించేందుకు మాత్రమే ప్రయత్నించింది.

**1:8 యేసును దేవాలయంలో అర్పించుట (2:21-40):** యేసు జననం తర్వాత జరిగిన నాలుగు యూద మత సంప్రదాయాలను లూకా సంపూర్ణంగా వివరించాడు. దేవుడు అబ్రహాముతో చేసుకున్న ఒప్పందానికి చిహ్నంగా మగబిడ్డ పుట్టిన ఎనిమిది రోజులకు సున్నతి చేయాలి (ఆది 17:914).

దీని తర్వాత బిడ్డకు నామకరణం చేస్తారు. తమ బిడ్డలకు సర్వసాధారణంగా పెద్దల పేర్లను పెట్టడం యూదుల ఆచారం. అయితే గర్భము ధరించటానికి ముందే మరియకు దేవుడు ఆనతిచ్చిన "యేసు" అనే పేరునే యోసేపు ఆమోదించాడు. ఈజిప్తీయుల తొలిచూలు బిడ్డలను హతమార్చి, దేవుడు యిస్రాయేలీయులకు విముక్తిని ప్రసాదించినందువల్ల, దానికి కృతజ్ఞతా చిహ్నంగా యూదులు తమ తొలిచూలు మగబిడ్డలను దేవునికి, ( వారిని పూర్తిగా దైవకార్యం నిమిత్తం) అంకితం చేస్తారు. అయితే రానురాను ఆ తర్వాత కాలంలో లేవీ గోత్రీయులు మాత్రమే దైవ సేవాకార్యాలకు ప్రత్యేకింపబడినందువల్ల, మిగతా గోత్రాలవారు దేవునికి అర్పించిన తమబిడ్డలను ఐదు " షెకెలు ల ధనం ఇచ్చి తిరిగి కొనుక్కొవటం వాడుక అయ్యింది (సంఖ్య 18:15,16).

మగబిడ్డను ప్రసవించిన స్త్రీకి (నలభైరోజుల వరకు) మైల అంటు ఉంటుంది కాబట్టి, ప్రసవించిన నలభైరోజుల తర్వాత శుద్ధి జరగాలని మోషే చట్టం నిర్దేశించింది. ఈ శుద్ధీకరణ సాంగ్యానికై ఒక ఏడాది వయసు గొఱ్ఱెపిల్లను దహన బలిగాను, ఒక పావురాన్ని పాప నివారణ బలిగాను సమర్పించుకోవాలి గొఱ్ఱెపిల్లను ఇచ్చుకోలేనివారు కనీసం రెండు పావురాలనైనా బలిగా

అర్పించుకోవాలి (లేవి 12:2- 8). బాలయేసును దేవాలయంలో కానుకగా అర్పించినపుడు మరియ యోసేపులు రెండు పావురాలను సమర్పించు కున్నారు. దీన్నబట్టి అది ఒక పేదకుటుంబము అర్పించే బలి అని అర్థమౌతుంది. మరియ యోసేపులు యూదుల మతాచారం ప్రకారం పై నాలుగు సాంగ్యాలు జరిపించారు. దీన్నిబట్టి వారు యూదుల ఆచారాలను నెరవేర్చటంలో శ్రద్ధ కలిగి ఉన్నారని విశదమౌతుంది.

"ఒక ఖడ్గము నీ హృదయమును దూసికొని పోవును'' యూదమతాచార నియమాలను నెరవేర్చిన మరియను దర్శించడానికి ధర్మాచార నిష్టాగరిష్టుడై జీవించిన సిమియోను ఆ సమయంలో ఆ దేవాలయం వద్దకు నడిపింపబడి వచ్చాడు. అతను మొదట బాలయేసును దర్శించి వెంటనే దేవుని స్తుతించాడు. ఆ తర్వాత బిడ్డ తల్లి దండ్రులను పొగడి దీవించాడు. ఈ ఆశీర్వచనం మరియను గురించి పలికిన ప్రవచనంలా ధ్వనిస్తుంది. కల్వరిపై యేసుక్రీస్తు సిలువలో వ్రేలాడి నపుడు, అతని గుండెను ఈటెతో పొడచినపుడు, దానిని ప్రత్యక్షంగా చూచిన మరియమాత మాతృ హృదయంలో కూడా ఆ ఈటె దూసుకుని వెళ్ళి వుంటుందనటం వాస్తవం. అందువల్లనే ఆమెను మనం "వ్యాకుల మాత" అని సంబోధిస్తున్నాం. అయితే ఈ వ్యాఖ్యానాన్ని కొందరు అంగీకరించరు. ఎందుకంటే లూకా సువార్తలోని కల్వరి ఘట్టంలో మరియమాత ప్రస్తావన లేదు. యేసును అనుసరించే వారికి తమ కుటుంబాల్లోనే వైరము, విబేధాలనే ఖడ్గాలు ఎదురవుతాయని లూకా వివరిస్తాడు (12:51- 53). దైవ వాక్కు ప్రకారం జీవించాలంటే కుటుం బాన్ని, బంధుత్వాన్ని కూడా కోల్పోవలసి వస్తుంది. ఈ కష్టాలనే "ఖడ్గము" అనే పదము సూచిస్తోంది. మరియమాత దేవుని విశ్వసించింది. ఆమె జీవితము ఒక విశ్వాసయాత్ర. అందులో కష్టము, దుఃఖము, విభేదము, విరోధము మరెన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. అన్ని ఇబ్బందుల్లో కూడ మరియమాత, దేవునికి విధేయురాలై వుండి నిజమైన శిష్యురాలిగా నిలిచిపోయింది.

**1:9 బోధకుల మధ్యయేసు (లూకా 2:41-52):**

యూదాచారము పట్ల భక్తి కలిగియున్న యూదుడు, పాస్క, పెంతెకోస్తు, గుడారాల పండుగలను కొనియాడేందుకు ప్రతి సంవత్సరమూ యెరూషలేముకు వెళ్తాడు. అది యూదుల సంప్రదాయం. స్త్రీలకూ, బాలురకూ ఇది వర్తించక పోయినప్పటికీ మరియమాత తన కుమారుని వెంటబెట్టుకొని యోసేపుతో కలసి పాస్కపండుగను కొనియాడేందుకు యెరూషలే వెళ్లింది. ఆచారనియమాలన్నింటినీ తు.చ. తప్పక పాటించిన మరియమాత, తనకు వర్తించని చట్టనియమాన్ని కూడా అనుసరించింది.

పాస్క పండుగను కొనియాడిన తర్వాత ఇంటికి తిరిగి వెళ్ళే సమయంలో తనయుడు కన్పించలేదు. అపుడు యోసేపు మరియలు కుమారుని కోసం

ఎంతగానో వేదికారు. చివరికి, యెరూషలేములో, బోధకుల మధ్యకూర్చొని, వారి బోధల నాలకిస్తూ, వారిని కొన్ని ప్రశ్నలడుగుతోన్న బాలయేసును వారు కనుగొన్నారు. అది చూచి మిక్కిలి ఆశ్చర్యపడిన వారు "విచారముతో నిన్ను వెదుకు చుంటిమి" అని బాలయేసుతో అన్నారు. "మీరు నా కొరకు ఏల వెదకితిరి. నేను నా తండ్రి పనిలో నిమగ్నమై ఉండవలెనని మీకు తెలియదా" అని యేసు వారితో అన్నాడు. యేసు ఇలా బదులివ్వటం కొందరికి అమర్యాదగా కన్పడవచ్చు. కానీ, తన పరలోక తండ్రి కార్యాన్ని నెరవేర్చటమే ఆయన ప్రధాన కర్తవ్యమని ఈ సమాధానం విశదపరుస్తోంది. కుమారుని తెలివిని చూచి ఆమె ఆశ్చర్యపడింది. దేవుని పథకం ఏమిటో ఆమెకు సరిగా తెలియదు. అయినప్పటికీ దేవునిచిత్తానికి సహకరించటమే ఆమె ప్రధాన ఉద్దేశంగా తెలుస్తుంది. అందుకే అన్నింటిని తన మదిలో దాచుకుని ధ్యానిస్తూ వచ్చింది.

**2. యేసు బోధనాకాలంలో మరియః**

యేసు పుట్టుక, బాల్య జీవితంలో మరియ మాతకు ఇవ్వబడినంత ప్రాధాన్యత, యేసుబోధ నాకాలంలో ఇవ్వబడలేదు. రెండుచోట్ల మాత్రమే ఆమె పేరు చెప్పకుండా "యేసుతల్లి" అని ఆమెను గురించి ప్రస్తావించటం జరిగింది. వాటిని గురించి కొంత పరిశీలిద్దాం.

**2:1 యేసు బంధువులు (మత్త 12:46-50; మార్కు 3:3135; లూక 8:19-21):**

యేసు, మరియకు జన్మించిన ఏకైక సంతానమా? లేక ఆయనకు సహోదరి సహోదరులున్నారా? ఆయనను కలిసేందుకు వచ్చిన సోదర సోదరీలు ఎవరు? ఆయన తోడబుట్టినవారా? లేక బంధువులా? "యేసు తల్లియు, సోదరులునూ ఆయన వద్దకు వచ్చిరి" అని లూకా తన సువార్తలో పేర్కొన్నాడు (లూకా 8:19). మార్కు (6:3), ముత్తయి (13:55) మాత్రం యేసు సోదరులుగా యాకోబు, యోసేపు, యూదా, సీమోను అనే వారి పేర్లను పేర్కొన్నాడు. సోదరీల పేర్లు చెప్పలేదు. ఇంతకూ ఎవరీ సోదర సోదరీలు? వీరంతా మరియకు పుట్టిన సంతానమా? ఇందులో చర్చకు ఆస్కారముంది. అదెల్ఫోస్ " అనే గ్రీకుపదానికి రక్త సంబంధీకులైన సోదరులు అని అర్థం. అంటే ఒకే తల్లిదండ్రులకు పుట్టిన తోబుట్టువుల రక్త సంబంధాన్ని ఈ పదం సూచిస్తుంది. అయితే బైబుల్లో ఈ పదాన్ని వేరే అర్థంతో కూడా వాడిన సందర్భాలు లేకపోలేదు. ఉదాహరణకు ఒకే వంశం, గోత్రం, మతానికి చెందినవాడు (రోమా 9:3); పొరుగు వాడు (ముత్త 5:22-24); తోడబుట్టిన సోదరుడు (మార్కు 6:17,18); బంధువు (ఆది 29:12) అనికూడా ఈ పదానికి అర్థాలుఉన్నాయి. కాబట్టి యేసు సహోదరీ సహోదరులు అన్నప్పుడు ఈ పదం యేసు తోబుట్టువులను సూచిస్తోందా? లేక బంధువులను సూచిస్తోందా? అని కొందరు తర్కిస్తారు. క్రీస్తుకు తోడబుట్టిన వారు లేరు కాబట్టి, ఈ పదం ఆయన బంధువులనే సూచిస్తోంది.

(ఇంకా వుంది)




# వేదవ్యాపక ఆదివారపు ప్రాముఖ్యత

- సిస్టర్ ఇన్నమ్మ పసల FMSH.

పునీత థామస్ అక్వినాస్ (St.Thomas Aquinas) క్యాథలిక్తిరు సభలో గొప్పవేదాంతవేత్త, ఆలోచనా పరుడు. ఆయనఆలోచనలు, వేదవ్యాపక ఆదివారం (Mission Sunday) సందర్భంగా ఎంతో ప్రేరణ నిచ్చే విధంగా ఉన్నాయి. ఆయన రాసిన 'సుమ్మాది: యోలాజికా' వంటి గ్రంథాల ఆధారంగా, ఆయన చెప్పిన ముఖ్యమైన ఆలోచనలు ఇవి:

**1. దైవిక మిషన్ (దైవకార్యం) అంటే ఏమిటి?:** తొమస్ ఆక్వినాస్ ప్రసిద్ధ రచన ''సుమ్మ తియోలాజికా''లో మిషన్ గురించి లోతుగా వివరిస్తూ, "మిషన్" అంటే కేవలం ఎవరో ఒకరిని పంపడం మాత్రమేకాదు, దేవుని ప్రేమను, జ్ఞానాన్ని భూమిపై ఉన్న విశ్వాసుల హృదయాలలోకి ప్రవేశించేలా ప్రకటించడం అని చెప్పారు. తండ్రియైన దేవుడు కుమారుడైన యేసుక్రీస్తును, పరిశుద్ధాత్మను ఈ లోకానికి పంపినట్లే, తిరుసభ కూడా క్రీస్తు ప్రేమను ప్రపంచానికి చాటి చెప్పడానికి పంపబడింది (Summa Theology Prima Pars,Question 43, Article 1.The mission of the divine persons). పరిశుద్ధ గ్రంథములో చూసినట్లైతే సువార్తికుడు పునీత మత్తయి క్రీస్తు ప్రభుని మాటలను ఇలా వర్ణించాడు కనుక మీరు వెళ్లి,

సకలజాతి జనులకు పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున జ్ఞానస్నాన మొసగుచు, వారిని నా శిష్యులను చేయుడు. నేను మీకు ఆజ్ఞాపించి నదంతయు వారు ఆచరింప భోదింపుడు (మత్తయి 28:19-20)".

**2) వేదవ్యాపక ఆదివారానికి ముఖ్యమైన బోధనలు : సత్యాన్ని ప్రకటించడం:**

"కేవలం ఆచరించడం మాత్రమే కాక, తెలుసుకున్న సత్యాన్ని ఇతరులకు తెలియజేసి వారి జీవితాలను వెలిగించడం మిన్న" అని ఆక్వినాస్ బోధించారు. క్రీస్తు సత్యాన్ని ఇతరులతో పంచుకోవడం ఈ ఆదివారానికి ఉన్న ముఖ్యుఉద్దేశం. క్రీస్తు ప్రభు తన శిష్యులను ప్రపంచ మందంతట సువార్తను ప్రకటించుటకు పంపినట్లు మార్కు సువార్తలో స్పష్టంగా వివరించబడింది. అయన వారితో ఇట్లనెను: "మీరు ప్రపంచ మందంతట తిరిగి, సకల జాతి జనులకు సువార్తను బోధింపుడు (మార్కు 16:15)". సువార్తను భోదించడమంటే బైబులు వాక్యాన్ని తెలియ చేయడమని మాత్రం కాదు. అది క్రీస్తు ప్రభుచేతుల్లో చూపించాలి. క్రీస్తుప్రభు మానవ రూపం దాల్చి ఈ లోకంలో ఒక సాధారణ వ్యక్తిలా సువార్తను ప్రకటించారు. రోగులను స్వస్థపరచారు. మానసికంగా భాదపడుతున్న వారిని ఆదరించారు. చెడుమార్గంలో పయనిస్తున్న వారికి మంచి మార్గాన్ని చూపించారు. మరణించిన వారిని జీవంతో లేపారు. చెడును ఎదిరించారు. సత్యాన్ని భోదించారు .

**1) ప్రేమతో కూడిన సేవ :**

**సువార్త ప్రకటన** కేవలం మాటలతో మాత్రమే కాదు, అది సమాజంలో పేదలకు, బలహీనులకు ప్రేమతో చేయాల్సిన సేవగా ఉండాలి. పునీత మథర్ థెరిస్సా గారు ఇలా అంటారు "ఇతరుల కోసం గడపని జీవితం అసలు జీవితమే కాదు. వందమందికి ఆహారం పెట్టలేకపోతే, కనీసం ఒక్కరికైనా పెట్టండి". అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన ప్రేమ, సేవ. సేవ అనేది ఒక దైవకార్యం. క్రీస్తును ప్రేమించే వారికీ మాత్రమే ఇది సాధ్యమౌతుంది. వారు మాత్రమే దీనిలోని లోతైన అర్ధాన్ని గ్రహించగలరు. సువార్తికుడు పునీత లూకా గారు క్రీస్తుప్రభుని సేవా భావాన్ని గూర్చి ఇలా వివరించారు." మనుష్యకుమారుడు సేవించుటకు గాని, సేవింపబడుటకురాలేదు. ఆయన అనేకుల రక్షణార్ధము విమోచన క్రయధనముగ తన ప్రాణమును ధారపోయుటకు వచ్చెను (మార్కు 10:45)".

**2) ప్రార్ధన, బలిపీఠం :**

వేదవ్యాపక కార్యాలు విజయవంతం కావడానికి ప్రార్ధన పునాది వంటిది. ప్రతి మిషనరీసేవ అది చిన్నది కావచ్చు, పెద్దది కావచ్చు దేవునికృపపై

ఆధారపడి ఉంటుందని అక్వినాస్ అన్నారు. ఉదాహరణకు: పునీత మదర్‌థెరిస్సా ప్రతిరోజు 3గంటలు దివ్యమందసము ముందు కూర్చుని ప్రార్థన చేసిన తరువాత దివ్యబలిపూజలో తాను స్వీకరించిన క్రీస్తు ప్రభు నుండి శక్తిని పొంది ఆ దైవశక్తితో ప్రజాసేవ చేసేది. మదర్‌థెరిస్సా గారు అంటారు మనిషి యొక్క మనస్తత్వం చేస్తున్న సేవలో కనిపిస్తుంది"ప్రతివాళ్ళు గొప్పసేవలు చేయకపోవచ్చు కాని చేసిన చిన్నసేవ గొప్ప మనసుతో చేయాలి". అదే దేవునికి నచ్చిన సేవ.

**3. మిషనరీలకు స్ఫూర్తినిచ్చే అక్వినాస్బోధనలు:**

1) విశ్వాసం బుద్ధికి సంబంధించినది, కానీ అది ప్రేమ ద్వారా మాత్రమే పరిపూర్ణమవుతుంది". ఉదాహరణకు: వృద్ధాప్యములో ఉన్న అమ్మ మంచానపడి ఉన్నప్పుడు, ఆమెను మంచిగా చూసుకొనే భాద్యత కొడుకు కోడలికి ఉంది. ఈరోజునవారు ఆమెను మంచిగా చూసుకుంటేనే రేపటిరోజున వారి కుమారులు కుమార్తెలు వారిని చూసుకుంటారు అనే విశ్వాసముతో ఆదరిస్తే తప్ప కుండ ఆపుణ్యం వారితోనే వస్తుంది. ఇది ముమ్మాటికీ నిజం. మిషనరీలు చేసే ప్రతి సేవ దేవుని మహిమ పరచేలా ఉండాలి.

2) "దేవునితో మాట్లాడటం, ఆ అనుభవాన్ని ఇతరులకు పంచడమే అసలైన సువార్త ప్రచారం ".క్రీస్తు ప్రభు ప్రతిరోజు ఏపని చేపట్టిన ముందు ప్రార్థనచేసి, ఆ తరువాత తనతండ్రి చిత్తాన్ని నెరవేర్చాడు.

**ముగింపు:**

పునీత థామస్ అక్వినాస్ చెప్పినట్లు, మనం పొందిన విశ్వాసాన్ని మనలోనే దాచుకోకుండా, అది ప్రేమ, శాంతి, సేవల రూపంలో ప్రపంచంలో విస్తరింపచేయాలి. క్రీసు ప్రేమను మనగుండెల్లో నింపి, దాన్ని సమాజంలో ప్రవర్తనగా మార్చి, మన జీవితాలను మిషనరీలాగా జీవించాలి. మన ఆచరణల ద్వారా దేవుని ప్రేమను తెలియజేసి, మన చుట్టూ శాంతి, సమాధానం, ప్రేమను పెంపొందించాలి. ఇది జ్ఞానస్నానము పొందిన ప్రతి క్రైస్తవుని బాధ్యత మరియు శ్రేయస్కరం.

❀❀❀

# మన పునీతులు

- సేకరణ : రెవ.ఫా. గోలి బాలస్వామి, విజయవాడ మేత్రాసనం



**అక్టోబరు 4**
**పునీత అస్సీసిపురి ఫ్రాన్సీస్**
**Saint Francis of Assisi**

**జననం:**
ఫ్రాన్సీస్ గారు ఇటలీదేశంలోని అస్సీస్సి పట్టణంలో పీటర్ బెర్నార్డ్‌లే, పికాలకు క్రీ॥శ॥ 1182 సం॥లో జన్మించారు.

**మరణం:**
1226సం॥ అక్టోబరు 3వ తేదీన మీరు తమ వృద్ధాప్యంలో ఇటలీలోని అస్సీస్సి పట్టణంలోనే స్వర్గస్తు లయ్యారు. వీరు మరణించిన రెండు సంవత్సరాలకే శ్రీసభ వీరిని పునీతులుగా ప్రకటించింది.

**ధ్యానాంశం :**
పేదరికం మోక్షానికి మార్గం వినమ్రతను పోషించు సాధనం రక్షణకు మూలం.



**అక్టోబరు 15**
**పునీత అవిలాపురి తెరేసమ్మ**
**St.Teresa of Ávila**

**స్పెయిన్ కార్మెలు సభ కన్యస్త్రీ, మొదటి మహిళా శ్రీసభ పండితురాలు,స్పెయిన్ పాలక పునీతురాలు, మతసాక్షి (క్రీ॥శ॥ 1515-1582)**

**జననం:**
పునీత తెరేసమ్మ గారు స్పెయిన్ దేశంలోని అవీలా నగరంలో 1515వ సంవత్సరంలో మార్చి 28న అలోన్సా సాంబెజ్ దె నెపెద, బీట్రిచే దవిలా అహు మడ, లకు జన్మించారు.

**మరణం:**
పునీత తెరేసమ్మ గారు, వారి 67వ ఏట క్రీ॥శ॥ అక్టోబరు 4న దేవుని సమక్షంకు చేరుకున్నారు.

- 1536 లో 21వ ఏట అవీలా నగరంలోని కార్మెలు మఠ కన్యలు సభలో ప్రవేశించారు.
- 1555-56 మధ్య తెరేసమ్మ గారికి తరుచుగా ఏవో దర్శనాలు కలివేలి,సందేశాలు కూడ విన్పించేవి.
- 1622లో 15వ గ్రెగోరి పోపు గారిచే పునీత పట్టా ప్రధానం చేయబడ్డారు.
- 1970వ సం॥ 6వ పౌలు పాపు గారి వారు శ్రీసభ పండితురాలుగా ప్రకటింపబడ్డారు

**ధ్యానాంశం :**
"నీవు దివ్య సత్ప్రసాదం లోకొనన్నప్పుడు నీ కండ్లను మూసేసుకో, పిమ్మట నీ ఆత్మ నేత్రాలను తెరువు. నీ హృదయ కేంద్రంలో ఉన్న ఏసుప్రభువును తిలకించు -పునీత అవిలాపురి తెరేసమ్మ.



**అక్టోబరు 17,**
**పునీత అంతియోకు ఇన్యాసి**
**St.Ignantius of Antioch**

**(పీఠాధిపతి, లేఖకుడు, వేదసాక్షి, ఆది క్రైస్తవ ఆచార్యుడు క్రీ॥శ॥ 55-117)**

**జననం :**

ఇన్యాసి వారు క్రీ॥శ॥ 55వ సం॥లో జన్మించినారు. వీరు పేరు, ఇన్యాసి, ఇగ్నేషియస్ లేక ఇన్యాయ గారు అని పిలిచేవారు. వీరి అసలు పేరు తియోఫోరస్.

వీరు అపోస్తులుడును, సువార్తీకుడైన పునీత యోహాను గారికి మంచి శిష్యులు పునీత పేతురు గారు ముందుగానే నిర్ణయించారు, వారి తరువాత అంతియోకు ఫీఠానికి కాబోయే పీఠాధిపతి పునీత ఇన్యాసి గారే అని.

అనేకమంది రాజులు క్రైస్తవులపై హింసలు చేస్తుంటే వీరు క్రైస్తవుల్లో తిరిగి వారికి ధైర్యం నింపి వారిని దృఢపరిచారు.

ఇన్యాసి వారు స్మిర్నా ప్రజలకు వ్రాసిన లేఖలో "క్రీస్తు అని చెప్పబడిన చోటల్లా "కతోలిక శ్రీసభ" అని మొదటిసారిగా వాడారు.

కతోలిక అనగా "సర్వజన సమ్మతియైన విశ్వమునకు చెందినది అని అర్థం.

**మరణం:**

క్రీ॥శ॥ 117 సం॥లో ఏసు నామాన్ని వారు ఉచ్చరిస్తుండగా ఆకలితో ఉన్న రెండు క్రూర సింహాల్ని "కొలోస్సియమ్" బోనులో నుండి ఆ నిస్సహాయ, మహానయునిపైకి వదిలివేశారు. వీరి శరీరం నుండి వేడి నెత్తురు చిమ్ముతుండగా ప్రాణం అనంత వాయువుల్లో కలిసిపోయింది.

**ధ్యానాంశం :**

దైవ మందిరంలె మీ దేహాల్ని పవిత్రంగా ఉంచుకోండి. ఐక్యతను ప్రేమించండి. అన్ని విభేదాల్ని విసర్జించండి. తండ్రియైన దేవుని బాటని ఏసు నడిచినట్లుగా మీరంతా క్రీస్తు బాటపే అనుసరించండి.

❀❀❀

# వాటికన్ వార్తలు

- సేకరణ : గురుశ్రీ కొండపర్ల విజయ రాజు, విజయవాడ మేత్రసనం




**1. మొదటిసారి CCBI కార్యనిర్వాహకులు పరిశుద్ధ 14వ లియో జగద్గురువులను వాటికన్ నందు కలిశారు.**

ఆగస్టు 28, శుక్రవారం: ఈ సమావేశం 45 నిమిషాల పాటు జరిగింది. ఇందు ముఖ్యాంశాలు భారతదేశ లాటిన్ చర్చీ యొక్క ఉనికి, సువార్త ప్రచారం గురించిన సమాచారం మరియు భవిష్యత్తు ప్రణాళికల మీద జరిగాయి. ఈ సమావేశానికి CCBI ప్రధాని కార్డినల్ ఫిలిప్ నేరీ, గోవా మరియు థమన్ అతిమేత్రానులు ప్రాతినిధ్యం వహించారు. సమావేశం అనంతరం కార్డినల్ ఫిలిప్ నేరీ ఒక ప్రత్యేక బహుమతిగా, చేతితో తయారు చేసిన ఓక్-చెక్క ఫలకాన్ని 14వ లియో జగద్గురువులకు బహూకరించారు. భారతదేశ చర్చికి చెందిన 12 మంది పునీతులతో కూడిన యేసు క్రీస్తును చిత్రీకరించే, ఈ ఫలకంలో అపొస్తలుడైన పునీత తోమాగారు, అపొస్తలుడైన పునీత బర్తలోమయి గారు, పునీతులు ఫ్రాన్సిస్ శౌరివారు, గోన్సలో గార్సియా, జోసెఫ్ వాజ్, జాన్ డె బ్రిట్టో, దేవసహాయం పిళ్ళై, కలకత్తాకు చెందిన తెరెసా, అల్ఫోన్సా, కురియాకోస్ ఎలియాస్ చావరా, యూసియా మరియు మరియం థెరిసాల చిత్రాలు ఉన్నాయి.

**2. పాపు గారి మరియు మరియతల్లి పుట్టినరోజు సందేశాలు**




**2.1) మరియతల్లి పుట్టినరోజు- సెప్టెంబర్ 8, జెనజ్జానో పుణ్యక్షేత్రం**

పరిశుద్ధ 14వ లియో జగద్గురువులు తనకు ఎంతో ఇష్టమైన 'జెనజ్జానోలోని మంచి ఆలోచన మరియతల్లి పుణ్యక్షేత్రానికి' సెప్టెంబర్ 7 సాయంత్రం వెళ్లారు. ఇది 1980 నుండి ఆయనకు అనుబంధం ఉన్న అగస్టీనియన్ క్షేత్రంలో పాపుగా ఎన్నికైన తర్వాత మొదటిసారి మే 2025లో, ఇప్పుడు రెండవసారి సందర్శించారు.

అక్కడ మరియతల్లికి "బంగారు గులాబీ (Golden Rose) కానుక ఇచ్చి ఇలా అన్నారు: "మరియతల్లి జననం ఒక నూతన ఉదయం లాంటిది. చీకటి నుండి వెలుగులోకి వచ్చినట్లు, ఆమె పుట్టుకతో ఈ లోకానికి చెడు నుండి విముక్తి ప్రారంభమైంది. ఆమెచిన్న మొగ్గలా సుకుమారమైనది, కానీ దేవుని నమ్మకానికి గుర్తు. ఆమెను మంచి ఆలోచన అడుగుదాం, దేవుని వాక్యాన్ని హృదయంలో దాచుకుని, ధైర్యమైన, జ్ఞానమైన, నిజమైన మారుమనస్సు నిర్ణయాలు తీసుకుందాం."



**2.2) పాపు గారి పుట్టినరోజు - సెప్టెంబర్ 14, సిలువ మహిమోత్సవం**

పాపు గారు 1955 సెప్టెంబర్ 14న చికాగోలో జన్మించారు. ఆ రోజే సిలువ మహిమోత్సవం కావడం విశేషం. ఈ ఏడు 71వ పుట్టినరోజున సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో 30 వేల మంది Happy Birthday అని శుభాకంక్షలు తెలియ జేయడం విశేషంగా నిలిచింది. ఆయన పాపుగారిగా ఎన్ని క కాకమునుపు పని చేసిన పెరూలోని చిక్లాయో ప్రజలు కూడా బ్యానర్లతో హాజరయ్యారు.

ఆ రోజు ఆయన సందేశం : "ప్రభువుకు, నా తల్లిదండ్రులకు కృతజ్ఞతలు. నా కోసం ప్రార్థించిన వారందరికీ వందనాలు. క్రీస్తేసు ప్రభువు ద్వారా సిలువ, మరణ సాధనం నుండి జీవ సాధనంగా మారింది. ఏదీ మనల్ని దేవుని నుండి వేరు చేయ లేదని, ఆయన ప్రేమ మన పాపం కంటే గొప్పదని సిలువ నేర్పుతుంది."

అదే రోజు ఆయన మొదటిసారి వాటికన్ గ్రంథాలయాన్ని సందర్శించి, AQVA (నీరు జీవాన్ని ఇస్తుంది విధ్వంసాన్ని సృష్టిస్తుంది. అది మంచికి ఉపయోగించే తీరులో ఉంటుంది అని సూచించే ఒక ప్రదర్శన)" ప్రదర్శన ప్రారంభించారు. ఆయన ఇంకా మాట్లాడుతూ "మా అమ్మ లైబ్రియన్ నా పుట్టినరోజున ఇక్కడకు రావడం దేవుని ప్రణాళికలో ఒక చిన్న భాగం" అని నవ్వుతూ చెప్పారు. ఆ రోజు కొత్త గ్రంథాలయ భవనం కట్టడానికి కూడా అనుమతిని ఇచ్చారు.

**3. పాపు గారి త్రికాల జప సందేశాలు : సెప్టెంబర్ 2026** ప్రేమ, ఉదారత మరియు క్షమాపణే క్రైస్తవ జీవితానికి పునాది- పోప్ లియో XIV

గడిచిన సెప్టెంబర్ నెలలో పరిశుద్ధ జగద్గురువులు ఆదివారాల త్రికాల ప్రార్థనలో మనకు చాలా లోతైన సందేశాలను ఇచ్చారు.

**3.1) 6/09/2026-ఆదివారం: "ప్రేమ అనే తీరని అప్పు"**

జగద్గురువులు ఇలా అన్నారు- "మనం ఈ లోకంలో ఎవరికీ ఏమీ బాకీపడకూడదు, ఒకరినొకరు ప్రేమించడం అనే అప్పు తప్ప." ఈ ప్రేమ అనే అప్పు మనల్ని బానిసలను చేయదు, పైగా స్వేచ్ఛా పరులను చేస్తుంది. మరి ఈ ప్రేమను ఎలా జీవించాలి?

**మొదటిది – సోదరుని తప్పును ప్రేమతో సరిదిద్దడం.**

ఎవరైనా తప్పు చేస్తే వెనుక చాడీలు చెప్పడం, గుస గుస లాడడం కాదు. ముందు ఒంటరిగా కలిసి మాట్లాడాలి. వినకపోతే ఇద్దరు ముగ్గురితో కలిసి చెప్పాలి. అప్పుడే సమస్యలు సమాధానంగా మారతాయి.

**రెండవది– ఏకమనసుతో ప్రార్థించడం.**

"మీలో ఇద్దరు ఏక మనసుతో ఏది అడిగినా పరలోక తండ్రి ఇస్తాడు" అని యేసు చెప్పారు. కలిసి ప్రార్థించినప్పుడు మనం అపరిచితులం కాదు, ఒకే కుటుంబ సభ్యులం అవుతాం.

**3.2) 13/09/2026 – ఆదివారం: "క్షమించకపోతే శాంతి లేదు"**

రెండవ ఆదివారం పాపు గారు క్షమాపణ గురించి చాలా చక్కగా వివరించారు. "క్షమాపణ లేకుండా ఏ కుటుంబమూ, ఏ సమాజమూ శాంతిగా బ్రతక లేదు. మనసులో పగ, కోపం, ద్వేషం పెట్టుకుంటే అవే చివరకు బంధాలను తెంచేస్తాయి, కుటుంబాలను విడగొడతాయి, చివరకు యుద్ధాలకు కూడా దారితీస్తాయి" అని హెచ్చరించారు.

యేసు "ఏడుసార్లు కాదు, ఏడు డెబ్బదిసార్లు క్షమించాలి" అని ఎందుకు అన్నా రంటే– లెక్కపెట్ట కుండా క్షమించాలి అని. దేవుడే మనల్ని లెక్కలేకుండా క్షమిస్తున్నప్పుడు, మనం కూడా ఇతరులను అలాగే క్షమించాలి. ఇంకా ఆయన మాట్లాడుతూ చాలా అందమైన మాట చెప్పారుల – "క్షమాపణ అనేది చల్లని గాలి లాంటిది. ఎంత దట్టమైన చీకటి మేఘాలైనా ఆ గాలి వీస్తే తొలగిపోయి, మళ్ళీ ఎండ కాస్తుంది, అదే విధంగా క్షమాపణ మన జీవితంలో వెలుగును నింపుతుంది."

ఈ ప్రార్థన తరువాత పాపు గారు అమెరికా 9/11 ఘటన 25వ వార్షికోత్సవాన్ని గుర్తు చేసుకుని, చనిపోయిన వారి కోసం, బాధపడుతున్న కుటుంబాల కోసం, ప్రపంచ శాంతి కోసం ప్రార్థించారు.

**3.3) 20/09/2026–ఆదివారం: "దేవుని కరుణ మానవ లెక్కలకు అందదు."**

ఈ రోజు జగద్గురువులు మత్తయి 20:1–16 ద్రాక్షతోట పనివారిఉపమానాన్ని వివరిస్తూ – "దేవుని ప్రణాళికలు మన ఊహలకంటే అనంతంగా గొప్పవి, దేవుని తలంపులు మన తలంపులు కావు" అని అన్నారు.

భూస్వామి చివర వచ్చిన వారికి మొదట కూలి ఇవ్వమని చెప్పడం ఉద్దేశపూర్వకమేనని, తన దయను మొదటి వారు కూడా చూడాలనే అని పాపుగారు తెలిపారు. దేవుని రాజ్యంలో లెక్కల నియమాన్ని ప్రేమ నియమం అధిగమిస్తుందని, అక్కడ అసూయకు, విభజనకు చోటు లేదని, ద్రాక్షతోటలో పనిచేయడం ఒక కృప అని బోధించారు.

అనంతరం సోమాలియాలో హింస, వాతావరణ విపత్తులతో బాధపడుతున్న 48 లక్షల మంది, ముఖ్యంగా మహిళలు, పిల్లల కోసం అంతర్జాతీయ సమాజం ఉదారంగా సహాయం చేయాలని పిలుపునిచ్చారు.

**మన జీవితానికి అన్వయం :** ఈ నెలలో పరిశుద్ధ పాపు గారు మన కుటుంబాలకు ఇస్తున్న పిలుపు ఒక్కటే– ఇంట్లో ఒకరినొకరు ప్రేమించండి, తప్పులను ప్రేమతో సరిదిద్దుకోండి, లెక్కలేకుండా క్షమించండి. ప్రభుని ఉదార స్వభావం కలిగి జీవించండి. అప్పుడే మన ఇల్లు చిన్న పరలోకం అవుతుంది.

# క్విజ్

- శ్రీమతి గుమ్మడి నీలిమరవి

రాజుల మొదటి గ్రంథము 8 నుండి11 అధ్యాయములు

1. నిబంధన మందసములోపల ఏమి ఉన్నది?
2. ఐగుప్తు రాజు ఫరో ఏ నగరమును తగులబెట్టించెను?
3. వ్యాపారం నిమిత్తం ఓడలు నిర్మించిన రాజు ఎవరు?
4. నావికులు ఏ రేవు నండి బంగారము తెచ్చి సొలోమోనుకు ఇచ్చిరి?
5. నావికులు ఎన్ని బారువులు బంగారము తెచ్చిరి?
6. సొలోమోనుని చిక్కు ప్రశ్నలతో పరీక్షించడానికి వచ్చిన రాణి ఎవరు?
7. షేబా రాణి సొలోమోనుకు ఎన్ని  బారువులు బంగారం ఇచ్చెను?
8. సొలోమోను ఏ కొయ్యతో, పిల్లన గ్రోవులు, వీణలు తయారు చేయించెను?
9. బంగారపు డాలులను ఏ మందిరమున దాచెను?
10. సింహాసనమును దేనితో చేసెను?
11. సొలోమోను ఎన్ని రథములు చేయించెను?
12. సొలోమోను గుఱ్ఱములను ఎక్కడి నుండి దిగుమతి చేసేడి వారు?
13. ప్రభువు సొలోమోనును శత్రువుగా ఎవరిని పురిగొల్పెను?
14. గెనుబతు ఎవరి కుమారుడు?
15. ఏ యాజకుడు ధరించిన వస్త్రమును 12 తునకలుగా చింపివేసెను?
16. ముక్కలైన వస్త్రములోని పది భాగాలు తీసుకున్నది ఎవరు?
17. సొలోమోను తరువాత రాజు అయినది ఎవరు?
18. యారోభాము ఎవరి వద్ద తలదాచుకొనెను?
19. ఎవరి కాలమున వెండి రాళ్ళవలె లభించెడిది?
20. దంతపు సింహాసనమునకు ఎన్ని మెట్లు కలవు?

## క్విజ్ సమాధానాలు

1. గిబ్యోను
2. మంచిచెడ్డ లెరిగి పాలించు జ్ఞానము
3. యెహోషాపాతు
4. బెనామా
5. సొలొమోనురాజు
6. సీపు నెలలో
7. ఒలీవు కలవ
8. 12 మంది
9. హీరాము
10. హీరాము
11. వెడల్పు 20, పొడవు 60 మూరలు
12. 30 మూరలు
13. 5 మూరలు
14. ఏడు సంవత్సరములు
15. 13 ఏళ్ళు
16. హీరాము
17. నప్తాలీ
18. 10బండ్లు
19. ఆగ్నేయమూల
20. 1000 బుంగలు

సరైన జవాబులు వ్రాసిన వారి పేర్లు **వచ్చేనెల మాసపత్రికలో** ముద్రించబడును.

జవాబులు పంపు విధానం : వాట్సప్ మరియు మెసేజ్ ద్వారా నెం : **99486 95979**

సరైన జవాబులు వ్రాసిన వారి పేర్లు

1. పి.యల్.యమ్. ఫ్రాంచీనమ్మ, జోజినగర్
2. టి. జోజమ్మ. జ్ఞానాపురం
3. జి. బాలమ్మ, జ్ఞానాపురం
4. యస్. జ్ఞాన ప్రకాష్, జ్ఞానాపురం
5. కె. రాజారావు, ఈడుపుగల్లు
6. సి.హెచ్. లూర్దుమాత, గుణదల
7. ఆర్.యమ్. సునీత, జ్ఞానాపురం
8. యన్. సుమంత్, గుత్తి
9. శౌరీ , ఉయ్యూరు
10. కాంతమ్మ, వరహాపట్నం
11. సి.హెచ్. తన్మయి, గుణదల

"కృతజ్ఞతా స్తుతి అను బలి అర్పించువాడు నన్ను గౌరవించును. నీతి మార్గమున నడచువానిని నేను రక్షింతును" (కీర్తన 50:23)

## ముఖ్య ప్రకటన

పుట్టినరోజు పండుగలు, వివాహ వార్షికోత్సవములు, నామకరణోత్సవములు తదితర శుభకార్యముల సందర్భముగా పూజలు అర్పించగోరువారు "రెక్టరు, గుణదలమాత పుణ్యక్షేత్రం, గుణదల, విజయవాడ-4" అనే చిరునామాకు పోస్ట్ ద్వారా గాని **9948695979** అనే నంబర్‌కు ఫోన్ ద్వారా గాని తెలియచేయగలరు. వ్యక్తిగతంగా కలసి ఏర్పాటు చేసుకుంటే మరీ మంచిది. అలా వీలుకానివారు, మనియార్డరు ద్వారా **100** రూపాయలు పంపగలరు. గుణదలమాత పుణ్యక్షేత్ర మహిమ, ప్రభావాలు, ఆ చల్లని తల్లి దీవెనలు- అందరికీ అందించబడాలని మనసారా కోరుకుంటూ...

**రెక్టరు**

**గుణదలమాత పుణ్యక్షేత్రం**

# అక్టోబరుమాసంలో గుణదల లూర్ధుమాత పుణ్యక్షేత్రంలో జరుగు ఆధ్యాత్మిక కార్యక్రమాలు

| తేదీ | రోజు | సమయం | కార్యక్రమం |
|---|---|---|---|
| అక్టోబరు **2** | శుక్రవారం | సాయంత్రం **6.00**గం॥లకు | నెల మొదటి శుక్రవారం యేసు తిరుహృదయ స్మరణ పరిశుద్ధ దివ్యబలిపూజ- అనంతరం దివ్యసత్ప్రసాద ఆరాధన |
| అక్టోబరు **3** | శనివారం | సాయంత్రం **5.30** గం॥లకు | నెల మొదటి శనివారం ప్రత్యేక కార్యక్రమం మరియతల్లి తేరు ఊరేగింపు అనంతరం దివ్యబలిపూజ |
| అక్టోబరు **7** | బుధవారం | ఉ॥ **6-15** గం॥లు | పరిశుద్ధ జపమాల మాత స్మరణ పరిశుద్ధ దివ్యబలి పూజ |
| అక్టోబరు **24** | శనివారం | సాయంత్రం **4.00** గం॥లకు | జపమాలమాత స్వరూపముతో గుణదల విచారణ పురవీధులలో ఊరేగింపు, అనంతరం వాక్య పరిచర్య మరియు పరిశుద్ధ దివ్యబలిపూజ |
| అక్టోబరు **25** | ఆదివారం | సాయంత్రం **6.00** గం॥లకు | స్తుతి ఆరాధన మరియు పరిశుద్ధ దివ్యబలిపూజ సమర్పణ |

గుణదలమాత పుణ్యక్షేత్రం

విజయవాడ

# గుణదలమాత పుణ్యక్షేత్రంలో జరిగిన కార్యక్రమాలు

## సెప్టెంబరు - 2026

రెవ.ఫా.జంగా రాజేష్
సహాయగురువు
గుణదల విచారణ



**గుణదలమాత తేరు ఊరేగింపు:** ది. 05-09-2026 మొదటి శనివారం సాయంత్రం గం॥ 5-30 ని॥లకు గుణదలమాత పుణ్యక్షేత్రము నందు పుణ్యక్షేత్ర రెక్టర్ మరియు గుణదల విచారణకర్తయైన రెవ.ఫా. యేలేటి విలియం జయరాజు గారి ఆధ్వర్యములో గుణదలమాత తేరు ఊరేగింపు జరిగినది. ఈ ఊరేగింపును సిస్టర్ మెర్సి మాథ్యు, ప్రొవిన్షియల్ మరియతల్లి స్వరూపానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ ఊరేగింపులో సహాయ గురువులు, మఠకన్యలు, ఉపదేశులు, సంఘపెద్దలు, గృహస్థ క్రైస్తవులు పాల్గొన్నారు. ఈ ఊరేగింపు గుణదలమాత పుణ్యక్షేత్ర ప్రధాన దేవాలయం నుండి బిషప్ గ్రాసీ హైస్కూల్ మీదుగా ఏలూరురోడ్డు, కొత్తరోడ్డు నుండి ప్రధాన దేవాలయమునకు చేరుకుంది. అనంతరం దివ్యబలిపూజ సమర్పించబడినది.










సిలువ మార్గంలో ప్రతి అడుగు వేస్తూ, క్రీస్తు ప్రభువు యొక్క అపారమైన త్యాగాన్ని ధ్యానిస్తూ, గుణదల లూర్దుమాత కొండపై భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పరిశుద్ధ సిలువ మార్గం, విశ్వాసుల హృదయాలను ప్రార్థనలో ఏకముచేసి, సిలువనాథునితో మరింత సన్నిహితంగా నడిచే పవిత్ర అనుభూతిని ప్రసాదించింది. క్రీస్తు సిలువ ప్రేమలో బలపడి, ఆయన దివ్య కృపలకు పాత్రులై, జీవిత సిలువలను విశ్వాసంతో మోసుకుంటూ ముందుకుసాగేందుకు ఈ పవిత్ర మార్గం అందరికీ ఆధ్యాత్మిక ప్రేరణగా నిలిచింది.













గుణదలమాత పుణ్యక్షేత్రం
గుణదల, విజయవాడ - 4
పరిశుద్ధ లియో పాపు గారు
మహా॥ ఘన॥ తెలగతోటి జోసఫ్ రాజారావు గారు S.M.M.
విజయవాడ పీఠాధిపతులు




If Undelivered Please return to

**RECTOR**

Gunadalamatha Shrine,
Gunadala, VIJAYAWADA-4
Ph : 0866-2450244